


REGISTER No. M. 1118. చందా సం॥ 1-కి రూ. 24-0-0. విడిప్రతిక 1-కి 0-1-6.



ప్రతిదినము ప్రకటింపఁబడును 319006

Post Box No. 212. Telephone No. 2544

సంపుటము ౧౭ Vol. 17 | చెన్నపట్టణము 1930-వ సం॥ జనవరినెల 10-వ తేది శుక్రవారము MADRAS, FRIDAY, 10th JANUARY 1930 | సంచిక ౨౩౫ No 235

బ్యాంకు ఆఫ్ హిందూస్తాన్ లిమిటెడ్.,

ఫిక్సెడ్ డిపాజిట్లు.

ఈక్రింద నుదహరించిన షరతులమీద పుచ్చుకొనబడును

రు. 10,000 అంతకుపైన మొత్తములకు

సంవత్సరమునకు నూటికి నెల 1-కి రు. 5 చొప్పునను

2 సంవత్సరములకు నూటికి నెల 1-కి రు. 5½ చొప్పునను

అంతకు తక్కువ మొత్తములకు

సంవత్సరమునకు నూటికి నెల 1-కి రు. 4½ చొప్పునను

2 సంవత్సరములకు నూటికి నెల 1-కి 5 చొప్పునను

వడ్డీ యివ్వబడును.

విద్యాసాగరపండ్యా,
మేనేజింగ్ డైరక్టరు.

117-3 ఉత్తరప్రత్యుత్తరములు శ్రీకెటరీపేర వ్రాయవలెను.

స్వల్పధర! ఫలమధికము!! పూర్తితృప్తి!!!

100 కి 100 గురు సంతృప్తి చెందియున్నారు

లోకామయహర కస్తూరిమాత్రలు



పిల్లలు మొదలు ముసలివారి వరకు అందరి మందము, ఎలబద్ధము, పడిసెము, దగ్గు, కూరలు, శీలము చేతగాల్గు లాగుట, కడుపుబ్బరము, కడుపునొప్పి, పక్కలయందు నొప్పి, ఆహారజీర్ణకాలమందు తలనొప్పి చలిజ్వరము, జ్వరము, ప్లేగు, ఇన్ఫ్లూయంజా ఇంకను అనేకవ్యాధులను గుణపరచును. స్త్రీలు ప్రసవించినవారు, స్నానమువారు (కస్తూరికి బదులుగా) ఈమాత్రలు 4-5 ను, 2-3 తములపాకులలో నమిలి మింగవలెను. సాంక్రామిక రోగలతో నుండపలసినవారు, దినము 1-2 మాత్రలను సేవించిన ఆరోగ్యవృద్ధాంగు లగుదురు. ఈమాత్రల సీసాతోగల అనుపానపత్రమను చూడుడు. 100 మాత్రలుగల సీసా 1-కి 4అణాలవంతున ప్రతిపట్టణములను దొరకను. పోస్టు మూలకముగా 6 సీసాలు రు 1-8-0, 12 సీసాలు రు 2-12-0, 25 సీసాలు రు 5-8-0.

సారస్వతాసవం:— మెదడుకు బలమును కలిగించి, జ్ఞాపకశక్తిని వృద్ధిచేయును గావున, మెదడు దుర్బలమువలన గలిగియుండు సమస్తవ్యాధులను పరిహరించి వరములకు మంచిప్రాణము, కృషధివి కలుగజేయును. సంగీతపాటకుల కంఠస్వరమునకు మృదుమధురత్వము నిచ్చును. పాడనుపాడను ఉత్సాహము నింపును. బలహీనులైన స్త్రీలకు నెత్తిరుదుము (నెత్తినొరు చాల మెత్తగ నుండుటవలన) మాట్లాడను నడువనుగాని పిల్లలకు పంటివిదంటిద.
6 ఔన్సుల సీసా 1-కి రు 1-0-0. పోస్టుఖర్చులు ప్రత్యేకము.

91-2 శ్రీ సీతారాఘవవైద్యశాల, మైసూరు.

ఇనాం! ఇనాం!! ఇనాం!!!

పసిపిల్లలకు ఇన్ఫెన్టోన్




శాంపిల్ ఇనాం అందు దీనికి సంబంధించిన పుస్తకము ఇనాం

1 ఇన్ఫెన్టోనుకు ఆవుపాలు, బఱ్ఱెపాలు, మేకపాలు, కన్డెన్స్డు పౌడరుపాలు మొదలగు వాటితో కలిపిన తల్లిపాలవలె నగును.

2 పసిపిల్లలకు గలుగునట్టి మలబద్ధము, అజీర్ణము, వాయువు, ఈడ్పు, జ్వరము దగ్గు మొదలగు వ్యాధులకు అమోఘమైనది.

3 ... సంబంధించిన వ్యాధుల నాటంకపరచును ... ఇన్ఫెన్టోను ...

4 ... ఇన్ఫెన్టోన్ ... శీఘ్రమైన ...



టి. ఎమ్. షెరీఫ్ ఇస్లామియాక్లబ్,
9 వేపేరి హైరోడ్డు, మద్రాసు.

దాదా అండుకో, మద్రాసు.

ఆఫ్రికన్ షాపు, బెజవాడ.

1 సీసా రూ 1-12-0
8 సీసాలు రూ 7-8-0

సౌలామిశ్రసంజీవి.

(రిజిష్టర్డు)
¼ సీసా రూ 1

84 చెట్ల దినుసులు అవుషేయి కలిసిన లేహ్యము. మేహపాదలకు సహాయి, స్త్రీల కుసుమవ్యాధులకు ... దీర్ఘ ఉడుకులకు, కళ్లనష్టము, చర్మవ్యాధులకు, స్త్రీల ఋతువ్యాధులకు గ్యారంటి. 120

కె. యస్. రావు, ఆంధ్ర మెడికల్ స్టోర్సు, రామానాయుడుపేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా

యోగవ్యాయామ ప్రకృతి చికిత్సాలయము

జర్మని అమెరికాదేశములం దవలంబింపబడుచున్న నిరామథ జలచికిత్స పద్ధతులచేతను, వాకిసమాకిరణ, యోగాసన, విద్యుచ్చికిత్సా పద్ధతులచేతను సమస్తరోగములకు చికిత్స చేయబడును. వివరములకు వ్రాయుడు.

బందరు, రామానాయుడుపేట } పాలపర్తి ఆంజనేయులు, వ్యవస్థాపకుడు.

ఆయుర్వేదభూషణ నోరి రామశాస్త్రులవారి



వెండ్రుకలకు బలమును వృద్ధిచేయును. అన్ని షాపులలో దొరకును.
పెద్ద బుడ్డి 1-కి రు 1-8.

ఆయుర్వేద నిలయము (రిజిష్టర్డు) బెజవాడ.

మానసోల్లాసినీ మాత్రలు

30 మాత్రలు 0-10-0 (పది అణాలు)

వెల సులభము! (పోస్టుఖర్చులు ప్రత్యేకము)గుణ మధికము!

శరీరములో ఉష్ణాధిక్యముచే కలిగెడి పైత్యరోగములకు ఈమాత్రలు దివ్యామృతము. అజీర్ణము, అరుచి, అవులింతలు, అగ్నిమాంద్యము, అతిదాహము, ఎక్కిళ్లు, సర్వాంగములయందు ఇలకుచుట, పిక్కలు, పార్శ్వములు, శిరస్సు, వ్రేళ్లు, అరుదులు మొదలగువానియందు గలిగెడి నొప్పులను పోగొట్టి దేహమును మంచి ఆరోగ్యమునకు దెచ్చును.

ఈమాత్రలు మేహవాతనొప్పులను వెంటనే మాన్పును. ఇందు అనేక ఓషధులు చేరినవి. అనుభవముగల ఔషధమగుటచేతను పరమహాంసక్రియ యని చెప్పవచ్చును. ఒక్కసారి వాడిచూచిన నిజము తెలియగలదు.

చిరునామా:— (98)

ఆయుర్వేద వైద్యనిలయం,
పోస్టు నిడుమోలు, ఎలకుర్రు, కృష్ణాజిల్లా.

త్వరపడుడు! కొలది ప్రతులేగలవు.

ఇకను మోసములకు భయపడ నక్కరలేదు

మతివంచన దీపిక.

డెమ్మి 250 పేజీలు, 16 చిత్రపటములు 20 విధములగు విషయములు నిండియున్నది. రు 1-4-0 పోస్టుఖర్చు ప్రత్యేకము.

ప్రపంచవంచకుల మాయాజాలము వెలువునట్టి యిట్టి గ్రంథ మిదివర కాంధ్రమున వెలువడి యుండలేదు. క్రొత్త క్రొత్త విధములగు వంచనలు విస్తరించుచున్నవి. వ్యాపారము, వ్యవసాయము, ఉద్యోగము, బ్యాంకుస్థాపనము, దేవాలయము, విద్య, వైద్యము, మాంత్రికము, జ్యోతిషము, పోస్టు, రైలు, స్టీమరు, ఇది యది యననేల ఎచ్చట జూచినను మోసచింత ప్రబలియున్నది. నిర్వంచకు లిట్టిమోసములకు లోనై పరితపించుచున్నారు. ఇట్టివారి మోసముల యొక్క రహస్యములను ఇందు చక్కగ వర్ణింపబడియున్నది. దీని చదువుటవలన నిర్వంచకులు వంచకులకు లోబడక తప్పించుకొనవచ్చును.

చిరునామా:—ఆనందబోధిని ఆఫీసు,
6, వెంకటాచలమేస్త్రీ వీధి, మద్రాసు.

ప్రకటన (2046)

రోగులు స్వయముగ వచ్చిగాని, జాబులద్వారాగాని రోగలక్షణములను తెలుపుడు చేరినచో రోగస్వభావము పుచ్చుకొనవలసిన మందు, పథ్యము, వగైరాలు వివరముగ వుచితముగ వ్రాసి పంపబడును. 5 (సెం)

డాక్టరు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి, బెజవాడ.



సౌందర్యమునకు, ఆకర్షణము నకు సాధ్యములను చేకూర్చును. ఇది సౌందర్యమునందు అసమానమైనది. దీనియందుగల పరిమళముకూడ అద్వితీయమైనది. "4711" కు నీలము, బంగారు లేబిలుపైన రక్షణము గలదు.

ప్రపంచమందంతటను వాడుకలో నున్నది

ఏజంట్లు:— మెసర్సు రాబర్టు బ్లావ్ (ఇండియా)

సెంట్రల్ బ్యాంకి బిల్డింగ్, బొంబాయి.

నౌకాదళనిర్ణయసభ

రాంశే మక్డొనాల్డుగారి ప్రకటనము

(బీము సర్వీసు)

లన్డన్, జన 8 — నౌకాదళసభలో అన్నిరకముల యుద్ధ నౌకలను గూర్చి చర్చించెదరు 'గ్రౌడ్ నాటు' మొదలు జలాంతర్గాములను గూర్చి గూడ ఆలోచించెదరు. చాలవరకు విషయములన్నియు ఇదివరలోనే ప్రాథమిక పరిష్కారమైనవి. అంతయు జపాను ప్రభుత్వముచేనే జరుగునని ఆశించుచున్నాడను. సభ అయినను ముందే పరిష్కారమైన ప్రయోజనము లేదు. ఇంకను ఒకటి రెండు చిక్కువిషయములు తేలవలసి యున్నవి. ఆయా దేశముల పరిస్థితులు తీరకుండుటచే ఇట్లు ఏర్పడినవి. అంతియుగాని దురుద్దేశముతో గాదు. ఒప్పందమునకు కుదురకుండుటకు కారణము కన్పించదు. బ్రిటిషునౌకాదళమును [illegible] సామ్రాజ్యమునకు భయముండదని తోచినంతవరకు తగ్గించెదము. ఇనంతరము అంతర్జాతీయ ఒడంబడికపై ఆధారపడి యుండును. అంతర్జాతీయ శాంతిపరిస్థితుల నతిక్రమించి ఎవరును ఏమియు చేయజాలరని రాంశే మక్డొనాల్డుగారనిరి.

అంతర్జాతీయ సాంకేతికసభ

(రైటర్స్)

లన్డన్, జనవరి 8 — గనులపరిశ్రమవిషయమై జనీవాలో జరుగుచున్న సభలో వేతనములనుగూర్చి అంతర్జాతీయ ఏర్పాటును గావించవలెనని బ్రిటిష ప్రతినిధి గోరగా ఇది సమయము గాదని జర్మనీ, పోలండు, ప్రాంసు ప్రతినిధులు దెలిపిరి. వేతనములనుగూర్చి అసలు సభనే మానవలెనని తలపోయుచున్నారట.

వచ్చే శనివారము చెకర్సులో జపాను నౌకాదళప్రతినిధి రాంశే మక్డొనాల్డుగారితో విందు గుడుచును.

తంతివార్తలముగ ఛాయాపటములు

7 తేదినుండి బ్రిటను జర్మనీలకు తంతివార్తలముగ ఛాయాపటములు పంపబడుచున్నవి. సరిగా పటములు పడుచున్నవి. 20 నిమిషములు పట్టునట. ప్రజలుగూడ పటములను బంపుచున్నారట. వార్తాపత్రికలవలన తమకు ఎక్కువగా పని కల్గునని పోస్టలు అధికారులు తలంచుచున్నారు. చెక్కులు లేగజు డాక్యుమెంట్లు నిజముగ సంతకములను జేసినట్లునే బంపవచ్చునట. త్వరగా కావలసిన ఏచిత్రము నైన తంతివార్తలముగా బంపవచ్చునట.

దుర్గామెడికల్‌హాల్

గవర్నరుపేట, బెజవాడ.

గనేరియా మిక్స్చర్

గ్యారంటీగా 3 రోజులలో కుదురును

(1) ఈమందు సెగరోగములను నివారించి మూత్రము విడుచునప్పుడు గలుగు పోటు, మంట, చురుకును యింకను చీము [illegible] బిళ్ళకారీలతోను నిమిత్తములేకుండ తప్పక కుదుర్చును. సీసా 1-కి రు 3-0-0.

మూర్ఛారిష్టము

(2) ఈమందు [illegible] మూర్ఛలైనను యెన్ని సంవత్సరములనుండియున్న మూర్ఛలైనను గ్యారంటీగా కుదుర్చును. వెలకు సరిపోవుమందు రు 3-0-0.

పొడలకు తైలము 181

(3) ఈ తైలము తెల్లపొడలకేగాక యితరవిధము తెల్ల పొడలను గూడ పోగొట్టును. ఇంకను తామర, గజ్జి, [illegible] మొదలగుగాగల అన్నివిధములైన చర్మవ్యాధులను పోగొట్టి చర్మమును మామూలుస్థితికి మార్చును. డబ్బీ 1 కి రు 1-0-0.

" గుంటూరు జిల్లాకు యేజెంట్లు:— ఇండియన్ [illegible] [illegible] రోడ్డు గుంటూరు."

ఏజెంట్లు కావలెను. 181

20వ యావద్భారత మహాసభ

అధ్యక్షుని ఉపన్యాసము

(9 వ పేజీ 4 వ పేజీ తరువాయి)

రోగనిదానము-త్రిదోషములు

ఆయుర్వేదమునందు వివరింపబడిన రోగనిదానపద్ధతులు నవీన వైద్యులకును పరిశోధకులకును మిక్కిలి అబ్బురమును గలుగజేయునవిగా నున్నవి. వ్యాధులకు కారణములు మున్నగు వానిని కనిపెట్టుటకు అతికుశలతయును చాల నిపుణతయును గల సాధనములను ప్రప్రథమమున బోధించినవైద్యశాస్త్రము ఆయుర్వేదమొక్కటియే. మొదట రోగమును సరిగా నిర్ణయింపగలిగినచో దానికి తగినచికిత్స చేయుట సులభమే యగును గావునే ఆయుర్వేద చికిత్సాపద్ధతుల కత్యధికమగు సాఫల్యము కలిగినది.

సుశ్రుతమునందు వివరింపబడిన శరీరవ్యవచ్ఛేదక విషయములను శ్రద్ధగా గమనించినచో అందు వాడబడిన విశేషవిభాగపదజాలమును అభినవశాస్త్రజ్ఞులందరునుగూడ తప్పక ప్రశంసించెదరు.

ఆయుర్వేదమునందు గల ప్రత్యేకాంశము రోగనిదానమునుగూర్చిన త్రిదోషసిద్ధాంతమే. దీనినిగూర్చి యితరదేశవిజ్ఞులు పలువురు వ్యాఖ్యానములు చేసిరిగాని ఆయుర్వేదవైద్యులుతప్ప మరెవరునుగూడ దీని ననుసరించుటలేదు.

"ప్రతివ్యక్తియందునుగూడ వాతపిత్తకఫము లను త్రిదోషములు నుండును. అవి మూడును సమభాగములుగా నుండినచో అవి శరీరమును పోషించునుగాని అవి వ్యత్యస్తములైనచో అవి శరీరమును నశింపజేయును" అని వాగ్భటాచార్యుడు వ్రాసెను. దీనివలనే త్రిదోషసిద్ధాంతము చాల ముఖ్యమైనదని తేలగలదు. ఈదోషములు సమభాగములుగానున్నప్పుడు ధాతువులనియును అవి వ్యత్యస్తములైనప్పుడు మలములనియును పిలువబడును. ధాతురూపమున నివి శరీరమును రక్షించును. మలరూపమున అన్నరసము రక్తము మున్నగువానిని పాడుచేయును.

కొందరు రక్తమునుగూడ దోషములలో చేర్చిరిగాని యిది సరిగాదు. వాతప్రకృతి అనగా రతప్రకృతి అని వాడబడుటచే నిట్టి అభిప్రాయము కలిగియుండవచ్చును గాని అది గతిశబ్దముగాన రక్తశబ్దము కాదు. అన్నిగ్రంథములలోను వాతజ్వరమనే యున్నదిగాని రక్తజ్వర మని యేగ్రంథమునందును లేదు. త్రిదోషములవలెనే పలువిధములగు జ్వరములు కూడ నని కలుగునట్లు చెడురక్తమువలనగూడ నుద్భవించు మున్నగు వ్యాధులు కలుగును గాన దానినిగూడ దోషము లనవచ్చునంటచో రసాదిసప్తధాతువులను గూడ దోషము లనియే అనవలసి వచ్చును. అన్నరస వికృతివలననే విషూచి పీడ్యనియంతి అనగా యూరినాళమునందు బాధ మున్నగునవి కలుగును. త్రిదోషములు అన్నరసము రక్తము మున్నగువానినుండియే గోచరించును. అందువలన వ్యాధులకు మూలకారణములు త్రిదోషములేగాని రసములు రక్తమున్నగునవి కావు. రసజవ్యాధి, రక్తజవ్యాధి అనునవి చికిత్సాసౌలభ్యమునకుమాత్రమే వాడబడెను.

సుప్రసిద్ధులయిన యూరోపియనుల ఆరోగ్య-అనారోగ్య స్థితులను కల్పించుటయు కలుగును. త్రిదోషములను అదృశ్యప్రాయములగు సూక్ష్మజంతువులు చేయుట చేతను గూడ ఆరోగ్యము కలుగును. ధూమపానాదికములవలన కాలుష్యమైన వాయువులు చేయుచున్నవి నే జంతువులకీటకములు ఈ త్రిదోషములుగూడ చేయును. వీనిలో నొకటి ఉష్ణమును, రెండవది తేమను కలిగించును. మూడవది వీనికి రెండింటికిని సమానత్వమును కలిగించి వ్యక్తిని సుస్థితి యందుంచును.

ఆయుర్వేద మాక్షేపించువారిలో చాలమంది యీత్రిదోషసిద్ధాంతమును సరిగా గ్రహింపజాలక విపరీతార్థకల్పనలను చేసినవారే. పాశ్చాత్యవిధానము నిట్టి సునిశితమగు మూలాధారము లేకపోవుటవలననే అవిధానమునందలి సిద్ధాంతములు తరుచుగా మారుచుండుట తటస్థించుచున్నది.

శరీరమునందు నిర్మాణమును నిర్మూలనమును కూడ జరుగుచుండు నని పాశ్చాత్యవిధాన మంగీకరించుచున్నట్లు శరీరమునందు మూడుపనులు జరుగుచున్న వని ఆయుర్వేదము బోధించుచున్నది. అవి సంశ్లేషము, విశ్లేషము, పచనము అను త్రిక్రియలు. పంచేంద్రియము లనగా పనులను చక్కబరచుట వాయువుయొక్క గుణము, సంచలనమునకు గమనము, వృద్ధి అనిగూడ చెప్పవచ్చును. పిత్తమును కఫమును తమ పనులను స్వయముగ నెరవేర్చుకొనలేనట్లు తోడ్పడుటయే పంకజము. ఇది వాతముయొక్క ధర్మము. మనుష్యుని భావములలో అత్యల్పమగు మార్పు కలిగినను గూడ నీసంకలనక్రియ కత్యంతరము కలుగును. వాయువే ప్రాణద్రవ్యమగుటచే ఉపవాసము లేక విరేచనములవలన గూడ వాతక్రియకు భంగము కలుగును. ఏమన, పంచేంద్రి...

క్షుధ, దుఃఖము మున్నగువని మనసును వారమునుగూడ వ్యాకు
లపరచును. అవి మితిమీరినచో మరణము గూడ సంభవిం
చును. ధననష్టము, ఆప్తబంధువుల మృతి మున్నగునవి కలిగినపు
డు ఆకస్మికమరణములు కలుగుట కిదియే కారణము.

1. పిత్తము – ఇది సహజస్థితిలో స్వేదము మనగా చెమట
పోయుటను కలిగించుట అను క్రియ నొనరించును. ఇది ధాతువుల
లో (టిష్యూలు) రసాయనిక పరివర్తనమును కలిగించును. గోళ
ములకు (సెల్సు) పుష్టినిచ్చును. ఇది వ్యత్యస్తమైనపుడు శరీరమున
మంటలు పైత్యసంబంధమగు బాధలు మున్నగునవి కలుగును.

2. కఫము—ఇది స్నేహము అనగా చమురుపెట్టుట అను
క్రియను నలుపును. ఇది వ్యత్యస్తమైనపుడు శ్లేష్మము అనేక
రూపములను పొందించును. అది శరీరద్వారములను నిరోధించును.

3. వాతము లేక వాయువు-ఇది సహజస్థితిలో నున్న
పుడు శరీరమును పోషించును. వ్యత్యస్తమైనపుడు దానిని నశింప
జేయును. సంభోగేచ్ఛ ఆకలి మున్నగువాని వలన వాత
క్రియ ప్రకోపించునటులే క్రోధము
వలన పిత్తక్రియయును, దుఃఖరోగాదులవలన కఫక్రియయును
గూడ ప్రకోపించును. వీనిలో నేదైనగాని అన్నియును గాని
మితిమీరినచో అత్యధికమగు విస్ఫోటనము, మంటలు, వ్రణ
విస్తారముగా పెరుగుట మున్నగునవి కలుగును.

ఔషధద్రవ్యములు

ప్రాచీనులగు హిందువులు కనిపెట్టిన త్రిదోషసిద్ధాంత
మెటుల అత్యద్భుతమును అతివిస్తారము నయ్యున్నదో వారు కని
పెట్టిన ఔషధద్రవ్యములుగూడ నటులేయున్నవి. రస, విష,
గంధకాది లోహములు, వనమూలికలు మున్నగు నౌషధద్రవ్య
ముల విభజనము ఆయుర్వేదమునందున్నంత సమగ్రముగా
పాశ్చాత్యవిధానమునందు లేదు. ఒక్కొక ద్రవ్యమునందుగల
గుణాదులనుబట్టియే మనప్రాచీనులు వానిని వేరువేరు వర్గములు
గా విభజించిరిగాని వాని ఆకారములనుబట్టి విభజించియుండ
లేదు. రసము, గుణము, వీర్యము, విపాకము, ప్రభావము అను
వానినిబట్టియే మనప్రాచీనులు ద్రవ్యముల నన్నిటిని విభజించిరి.
సమానాకృతిగల మూలములన్నియును సమానగుణమును కలిగి
యుండవు. వానిలో కొన్ని ప్రతికూలవిరుద్ధమైన గుణములను
గూడ కలిగియుండును. వినిలోని పాంచభౌతికసంపుటే భిన్న
ముగా నుండుటయే యిందులకు కారణము. ఉదా. పుష్కరసము
వాలుగుముక్కల రోగికంటిలో పిండినను లేక సహదేవి మూల
మును రోగి తలవెంట్రుకలకు కట్టినను నాలుగురోజుల కొకసారి
వచ్చెడు జ్వరము తగ్గిపోవును.

మర్రిచెట్టు గుణము

ఆయుర్వేద వైద్యునికి కావలసిన ద్రవ్యములన్నియును
కడుసులభముగాను యెల్లెడలను గూడ దొరకును. ఒక మర్రి
చెట్టు చేరువనున్నచో అనేకవిధముల గూడ రోగములను కుదు
ర్చవచ్చును. (1) చూలింతరాలగు స్త్రీ రెండవనెలలో గాని
మూడవనెలలో గాని లేతమర్రిచిగుళ్లను తినినచో ఆరోగ్యవంతు
డును సౌందర్యవంతుడునగు కుమారుడు జనించును. (2) బట్టతల
కలవారు మర్రియాకులను కాల్చినపొడిని పెరుగులో కలిపి తలకురా
చినచో వెంట్రుకలు మొలచును. (3) మర్రిపాలను చక్కెరతో
కలిపి తినినచో శగసంకటము మున్నగు మూత్రవ్యాధులు
కుదురును. (4) చెవులముందుండు కంఠములకు మర్రిపాలను రాసిన
చో శోత్రవ్యాధులు కుదురును. (5) పిప్పిపండ్లకు మర్రిపాలు రాసినచో
మంచిపండ్లు మొలచును. (6) మర్రిపాలను దూదిపింజపైని వేసి
దానిపైని సిందూరము (మెర్క్యురీ ఆక్సైడు) పోసిని పల్లి
ఆపింజను పుండుమీద వేసినచో యెటువంటి పుండైనను గూడ
మానును. (7) మర్రిగింజలను పాకముచేసి ఆపాకమును తినినచో వీర్యవృద్ధి
కలుగును. (8) మర్రిపట్ట పొడిని తినినచో వీర్యనష్టమును స్త్రీల
కుసుమవ్యాధి యును గూడ నివారణమగును.
(9) మర్రి ఊడల కషాయము (డికాక్షను) రక్తము శుద్ధి
పరచును. రక్తము చెడిపోవుటవలన కలిగెడు వ్యాధులనన్నిటిని
గూడ కుదుర్చును. ఇట్టి మహిమలుగల ఓషధులు లెన్నియో
ఆయుర్వేదమున పేర్కొనబడెను. దీనినిబట్టియే మన ప్రాచీను
లెంత అధికముగ పరిశోధన గావించినదియును విదితము
కాగలదు.

భస్మములు

వజ్రములు, ముత్యములు, బంగారము వెండి మున్నగు
వానిని మొదట భస్మములుగా మార్చినవారు మన ప్రాచీనులే.
ఆభస్మముల యందుగల అత్యద్భుత రోగనివారణశక్తులను
వారు గ్రహించిన విష్యమువే ప్రాచీనకాలమునగూడ బంగా
రము మున్నగు లోహములకును వజ్రములు మున్నగు నవరత్నము
లకును ధర విపరీతముగా పెరుగుట తటస్థించినది.

శస్త్రచికిత్స

శస్త్రచికిత్సనుగూడ వారే మొదట కనిపెట్టిరి. అందు
లకు కావలసిన అతి సూక్ష్మములగు పరికరముల నన్నిటిని తయా
రుచేయించి శస్త్రచికిత్సలో అత్యధికమగు ప్రావీణ్యమును
బడసిరి. కన్ను, చెవి, ముక్కు మున్నగు అవయవములకు
గూడ వీరు శస్త్రము చేయగలిగి యుండిరి. మన పూర్వులు
రచించిన శస్త్రచికిత్సాగ్రంథములే పాశ్చాత్యులకు ఆధారము
లైనవి.

వ్రణచికిత్స

వ్రణచికిత్సలో యెన్నియో విధానములను మనపూర్వు
లు వివరించిరి. 1. విమ్లాపనము (అంగమర్దనము) 2. అవసేచనము
(రక్తస్రావము లేక జలగలను పట్టించి వానిచే చెడురక్తమును
పీల్పించుట) 3. ఉపనాహము (పిండికట్టు కట్టుట.) 4. పాట
నము (రంధ్రముచేయుట) 5. శోధనము (రంధ్రము చేసిన వి
మ్మట దానిలో ఔషధములను వేసి లోపలి భాగమును శుభ్ర
పరచుట) 6. రోపణము మానునట్లు చేయుట, 7. వైకృతాప
హము (ఆ భాగమున నరల సహజమగు రంగు కలుగునట్లు చేయు
ట) అను నీ రేడు పద్ధతులను సుశ్రుతాచార్యుడు వివరించెను.

మన ప్రాచీను లేర్పరచిన యిట్టి శ్రేష్ఠతమమగు శస్త్ర
చికిత్సావిధానము పవిత్రులగు ప్రభువుల సహాయము లేకపోవు
టచే ఆచరణము నుండి తొలగిపోవుట గొప్ప దురదృష్టమే
యగును.

పూర్వకాలమున మన దేశమున శస్త్రచికిత్సా విధానము
వాడుకలో నున్నపుడు మిక్కిలి కష్టతరములగు శస్త్రచికిత్స
లను గూడ మనవారొనరించి రోగులకు సంపూర్ణ
లాభమును కలిగింపగలిగి యుండిరి.

బ్రహ్మదేవుని శిరము దక్షప్రజాపతి శిరమును ఖండిం
పబడినపుడు దేవవైద్యులగు అశ్వినీదేవతలు అశ్వినీకుమారులు
శస్త్రవిద్యా ప్రభావములవనే వారి తలల వారి మొండెములకు
మరల అంటుకొనునట్లు చేయగలిగిరి. భోజరాజుకు ప్రాణాపా
యమును కలిగించినట్టి క్రిములు కొన్ని అతని మెదడులో చేరి
నపుడు శస్త్రచికిత్సవలననే వానిని తొలగించిరి. ఇప్పటికిని
ఆయుర్వేదవైద్యులు శస్త్రచికిత్సవలన మూత్రకోశములో రాళ్లు
భగంధరము పరిణామము, మూలవ్యాధి, మూత్రద్వారములో రా
యి, మున్నగువ్యాధులను కుదుర్చుచునే యున్నారు. గాని యీ
వ్యాధులు శస్త్రచికిత్స అవసరములేకుండనే కుదుర్చుటకు తగిన

ఔషధములుకూడ ఆయుర్వేదమునందు కలవు. నేను చాలమందికి ఔషధములనిచ్చుచున్నాను గనుక యిట్టి వ్యాధులను కొన్నిటిని కుదిర్చియుంటిని.

పంచకర్మ

ఇది మరియొక అద్భుతప్రక్రియ. వాంతియగుటకు మందులనిచ్చుట విరేచనములకు మందులనిచ్చుట శిరస్సు తైలవస్తికర్మనుగాని సూచీశస్త్రకర్మను చేయుట, చెవులను ముక్కులను శుభ్రపరచుటకు నస్యము మున్నగునవి చేయుట. రక్తనాళములు చర్మము, కండరములు మున్నగువానికి ప్రత్యేకముగా అనేకవిధములగు యింజక్షనులు చేయుటమున్నగు పద్ధతులెన్నియో వివరింపబడెను. ఇందులకు వెక్కుద్రవ్యములను మిశ్రమము చేయవలసియున్నది.

ఆరోగ్యపారిశుద్ధ్యములు

వీనినిగూర్చియు ఆయుర్వేదమున సాకల్యముగనే వివరింపబడెను. ఒక ప్రాంతమున వ్యాధులు ప్రబలుట అది వైద్యులకు అపఖ్యాతికరమనికూడ వారు వ్రాసియున్నారు. ఆత్రేయమహర్షి కాలమునందే అంటువ్యాధుల రోగలక్షణములను ముందుగానే గ్రహించి వానిని నిరోధించుటకు పలుయుక్తి సాధనములను కావించి ప్రజలను కాపాడియున్నారు. మనుష్యుల తత్వములను దేశకాల స్థితులనుబట్టి వారు చేయవలసిన వేరువేరు ఏర్పాటులన్నియును గూడ సమగ్రముగా వివరింపబడెను. ఆయుర్వేద నియమములను అందరును సరిగా ననుసరించినచో అంటువ్యాధుల నివారించుటకుగూడ నవకాశముకలదు. ఆయుర్వేదము ప్రజాహితముకొరకు ఏర్పడినదిగాని వైద్యుల ధనసంపాదనకొరకు ఏర్పడినదిగాదు. కొందరు వైద్యులు ముఖ్యముగా రోగములను కుదుర్చగల పద్ధతులే చాల విస్తారముగా వివరింపబడెను.

శ్రీ పాటియాలా మహారాజుగారి ఘనసహాయము

నన్ను పోషించుచున్న శ్రీ పాటియాలా మహారాజుగారు తమసంస్థానమునందంతటను ఉదారభావముతో ఆయుర్వేద వైద్యశాలల నేర్పరచి ప్రజలు కోరినవెంటనే ఆయాప్రదేశములకు ఆయుర్వేదవైద్యులను పంపుచు ఘనముగ సహాయము చేయుచున్నారు. ఆయుర్వేదమహాసభల కన్నిటికిని ఆస్థాన రాజవైద్యుని ఇతరవైద్యులనుగూడ వారి వ్యయముల నన్నిటిని తామె భరించి పంపించుచున్నారు.

ప్రచారము

ఆయుర్వేదమునందు గల గొప్పమహిమను ఆయుర్వేద వైద్యులు ప్రజలకును ప్రభుత్వమునకునుగూడ బాగుగా తెలియజేయవలెను. ఆయుర్వేద వైద్యశాలలను కళాశాలలను విస్తారముగా నేర్పరుచునట్లు ప్రోత్సాహపరుపవలెను. ఆయుర్వేదాభివృద్ధికొరకు శ్రద్ధగా పనిచేయగల ధనవంతులును ఉత్సాహవంతులు నగువారిని కొందరినిగూడ శాస్త్రజ్ఞులతోపాటు మహామండలి కార్యనిర్వాహకసంఘములో చేర్చుట చాలముఖ్యమై యున్నది. అన్నిమతములవారును నిరాక్షేపణగా నుపయోగింపదగిన ఎక్కువ శ్రేష్ఠములగు ఔషధములు ఆయుర్వేదమునందే గాని మరేవిధానమునందునుగూడ లేవు.

ఈ విషయమున ఆయుర్వేదవైద్యులు శ్రద్ధబూనినచో వారిస్వార్థమునకే భంగముకలుగను. పరియును అంటువ్యాధులు ప్రబలమగును. సమస్యాంతికిగూడ భంగము కలుగును. మనశ్శాంతియే మహాసంపద.


విదేశీయములగు మందులు

ఆయుర్వేదవైద్యులును, వైద్యశాలలును దేశమునందంతటను హెచ్చుగానుండినచో క్రమముగా వనమూలికల పెద్దమగుణములనుగూడ ప్రజలు మరచిపోరాదు. అందువలన చాల చవుకగా లభించెడు ఆరోగ్యప్రదములును పరిశుద్ధములు నగు పవిత్రమూలికలకు బదులు ఇతరవిధానముల ననుసరించి విదేశములలో తయారుచేయబడి మనదేశమునకు పంపబడుచున్న హెచ్చుధరగల మందులనే ప్రజలు కొనవలసివచ్చును. ఆదేశముల కాలస్థితులనుబట్టి చేయబడినవి గాన మనదేశమందలి ప్రజల కవి హానికరములే యగును. "రోగి స్వదేశమునందలి ద్రవ్యములతో చేయబడిన ఔషధములుమాత్రమే రోగికి పరిపూర్ణమైన మేలు చేయగలవు. అట్టివి లభింపనిచో ప్రజలు రక్తహీనులును దుర్బలులును కావలసివచ్చును. వారు క్రమముగ మానసిక శారీరక శక్తులను గోల్పోయెదరు. ఉన్నతభావములును చిత్తశాంతియును లేకున్నచో ఒక మనుష్యునకును మరియొక మనుష్యునకును పోలికయును పాలికయును సామరస్యము లేకుండపోవును" అని చరకాచార్యుడు వ్రాసెను.

ఇట్టి సామరస్యమును శాంతిని దేశమునందంతటను కలిగించుటకు అత్యంతమును మన యాయుర్వేద వైద్యవిధానమును వృద్ధినొందించుట ముఖ్యావసరమై యున్నది. అందువలన సౌభాగ్యమును బలమును ఆరోగ్యమును మనగలవిద్యార్థులకు కలిగెదరు. మన అభివృద్ధికి కలిగిన సంశయము లను తొలగించుటకు మన మందరము శోధించి పనిచేసినచో ప్రపంచమునందంతటను గూడ ఆయుర్వేదమునకు సాటి రాజాలదు. కావున మనదేశమునందున్న ఆయుర్వేద వైద్యులందరును భగవంతునిపై పరోపకారపటిమయును అత్యంతశ్రద్ధ కలవారలై ఈ ఫలితమును పొందుటకు ముఖ్యముగా పూనుకొందురు గాక" అని ప్రార్థించుచున్నాను —అని అధ్యక్షుడు రాజవైద్య వైద్యరత్న పండిత రామప్రసాదశర్మగారు నుడివిరి.

1930

మోరిస్ కారులు




14/28 మోరిస్ కౌలి టూరర్.

ప్రతియొకటియు తన తరగతియందు నాయకుడుగా నున్నది

ఇతర మోటారులకన్న ప్రతి "మారిస్" మాడల్ మోటారు ఒకరూపాయకు యెక్కువదూరము పోవును. ఈ విషయమునుగూర్చి వేఱుగ చెప్ప నవసరములేకయే, అది చేయు పనినిబట్టి తెలియగలదు.

మీరు మోటారు కొనదలచినపక్షమున, ఒకపర్యాయము 1930 మారిస్ మాడల్‌ను చూడుడు.



11/9 మోరిస్ కౌలీ సెలూన్.

మోరిస్ మైనరు.

MORRIS

పంపకదారులు:—

అడిసన్ అండ్ కంపెనీ లిమిటెడ్.,

మౌంటురోడ్డు, మద్రాసు.

బెంగుళూరు, తిరుచినాపల్లి, కల్లికోట.



బొంబాయి ఆంధ్రనిలయము

దేశోద్ధారక శ్రీయుత కా॥ నాగేశ్వరరావుపంతులుగారు సందర్శించుట - వారివిరాళము

శ్రీయుత దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారు లాహోరు కాంగ్రెసునుండి 3 వ తేదీ పంజాబుమెయిలులో బొంబాయి చేరిరి. ఆంధ్రమహాసభ ఆంధ్రనిలయముల కధ్యక్షులగు శ్రీ ఉపద్రష్ట నారాయణరావుగారును వాటికి కార్యదర్శి డా. గంటి సత్యనారాయణగారును పంయుక్తకార్యదర్శి డా॥ శ్రీమతి కె॥ లక్ష్మమ్మగారును, గంటి వెంకట్రావుగారును శ్రీ పంతులుగారిని బొంబాయి అప్పుతాంజనం డిపోనందు సందర్శించి వారి కేదైన యుకయుపన్యాస మీయుమని కోరిరి. వ్యవధి తక్కువగుటంజేసి యట్టి యుపన్యాసములు ఫిబ్రవరి 10 వ తేదీని శ్రీ పంతులుగారు సబర్మతీయాశ్రమమునకు పోంచేయు సందర్భమున నిచ్చెదమని వాగ్దాన మొసగి ఆంధ్రనిలయమును వసనాలయ పుస్తకభాండాగారములను మాత్రము వారు మద్రాసు మెయిలుకు వెళ్లుటకు పూర్వము దయచేయుట కంగీకరించిరి. కాలము బహు స్వల్పమైనను శ్రీ పంతులుగారు నిలయమునకు దయచేతురను వార్త బహుశీఘ్రముగ బొంబాయి ఆంధ్రజను లెల్లరకును అతిత్వరితముగ దెలిసి వేళకు ముందుగనే యుందరును నిలయమునకు చేరియుండిరి. నిలయము పచ్చతోరణములతో నలంకరింపబడెను.

శ్రీ పంతులుగారు సరిగా 6 గంటలకు దయచేసి నిలయమును, అందుండు పత్రికలను, పుస్తకములను శ్రద్ధతో జూచిరి, అధ్యక్షులు అప్పటకు వచ్చిన ఆంధ్రమహాజను లెల్లరను శ్రీ పంతులుగారి కెరింగించిరి.

సభాధ్యక్షులుండియుండిన సభ్యులు శ్రీ పంతులుగారిని వారి బొంబాయి వకరానుభవములంగూర్చి ముచ్చటింపజేసిరి. ఆ సందర్భమున శ్రీ పంతులుగారిట్లు వచించిరి:—

బొంబాయియం దాంధ్రులింతయం దిప్పుడిప్పుడు కేవలు వారికి బహు సంతసము గలుగజేసినదనియు, వారు 30 ఏండ్ల క్రిందట బొంబాయి వచ్చినపు డుద్యోగములలో నుండువారింక ముంది లేరనియు, దీనిబట్టి చూడ యాంధ్రులుగూడ వారియ రనసోదరులవలె ప్రచారముజేయ మొదలిడిరనియు యికనూ యాంధ్రులు వారి గోంగూరపచ్చడి కారపు పంకాయకూరలపై భ్రాంతిని విడచి ప్రతిదేశమునకును సంచరించి ఎవ్విధమునైనను గౌరవప్రదార్జనల జేసి, ప్రస్తుత మనేక కారణాంతరములవల్ల తక్కువస్థితియందున్న యాంధ్రదేశాభివృద్ధికిని హిందూదేశాభివృద్ధికిని దోడ్పడి చిరకాలమునుండి ఉదార స్వభావములు కలవారమనియు, దేశభక్తిగలవారమనియు, గౌరవ మర్యాదల నెరింగినవారమనియు, యుదుకువ గల్గిన నిగర్వుల మనియు హిందూదేశ మెల్లెడల మనము గడించిన కీర్తిని నిలబెట్టుకొనుటకు ప్రయత్నించవలయును, [illegible] ప్రతి యాంధ్రుడు [illegible] బర్మాకు ఆంధ్రులు [illegible] రూ 400 కు తక్కువ [illegible] ప్రతి యాంధ్రుడును [illegible] యుత్తమమైన వ్యాపారమార్గములను మాతృభాషాభివృద్ధిచే నాలోచించుచు, [illegible] గోయి గలదని [illegible] [illegible] [illegible] విశ్వసించి [illegible] బ్రయత్నము చేయవలెనని హెచ్చరించిరి.

అట్లు ప్రతి యాంధ్రుడును తన స్వంతవిషయము మాత్రమే జూడకుండ యితర సోదరులతో నైక్య స్వభావమున మెలగుచు సంఘాభివృద్ధి ప్రయత్నించవలసినదనియు ప్రస్తుతకాలమందు ప్రత్యేక శక్తిబలము నశించి సంఘబలము హెచ్చినదనియు యట్టి సంఘము బలపడుటకు అందరును సేకీభవించుట న్యాయమనియు, అందుకుగాను పంతులుగారు ఇతర ఆంధ్ర నాయకులతో చేయుచున్న ఆంధ్రమహాసభను కేంద్రీకరించుటకు ఇతర రాష్ట్రములయందుండు నాంధ్రు లెల్లరును రాబోవు మహాసభలకు వారివారి ప్రతినిధుల బంపి సర్వతో ముఖముగ సహాయము చేసినగాని యెట్టి కార్యమును సాగవేయుట దుర్లభమనియు, వీటి కన్నిటికిని ముఖ్యముగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకుగాను తీవ్రమైన పనిచేయవలసిన దనియు అది లేకున్నంతకాలము ఆంధ్రదేశీయుల మొర లెవరు వినరనియు అట్టి విభజనకై మనమందరము తీవ్రమైన యాందోళనము చేయవలసినదనియు ముచ్చటించిరి.

...కుల కోరికపైని వారు బొంబాయిలో ప్రథమమున బడిన యనేకకష్టములనూ వాటినెట్లు ధైర్య సాహసములతో భగవంతునిపై భారము వైచి గట్టెక్కుట సంభవించెనో ఆగానీ అమృతాంజనము వారికి లభించిన విధమునూ ఆ అమృతాంజనము యొక్క శక్తి ప్రజలు గ్రహింతురో లేదో యను భీతిచే పది సంవత్సరముల వరకూ విశేష ప్రచురణ చేయక వారు పడిన యనేక కష్టములనూ, బొంబాయిలో ఆంధ్రపత్రిక స్థాపన జేసిన సందర్భములను మొదలగు విషయముల జెప్పుచూ ప్రపంచమునందు ధనము నార్జించుట కష్టమనియునూ, అన్నిటికంటె కష్టము కీర్తి ప్రతిష్ఠల నార్జించుటయనియూ, వాటికి మూలకారణములు న్యాయము, దైవభక్తి, ప్రజాసేవ, దేశసేవ యివి నాల్గునూ ప్రతిమనుజుడును తప్పక కృషి చేయవలసిన విషయము లని యుపదేశించిరి. మనోబల మన్నిటికన్న నెక్కువదిగాన యిట్టిమనస్సును శుద్ధముగ నుంచుటకుగాను ప్రతిమానవుడునూ ఉషఃకాలమున లేచి కించిద్భగవత్ప్రార్థనయూను, భగవద్గీతా పఠనమును జేయవలసినదని సభ్యులను హెచ్చరించుచూ, ఆంధ్రవిలయమును నైర్మరీ బొంబాయియందు స్థాపన జేయుట వారికి బహు ఆనందమును గలుగజేసినదనియూ యిట్టి పఠనాలయమున కుచితముగ ఆంధ్రపత్రికను, భారతినిబంపి, యింకనూ గ్రంథముల సహాయముచేత వారికి బొంబాయియం దుండు పూర్వాభిమానమును జూపి యికముందు బొంబాయివచ్చునప్పుడెల్ల "మన, నిలయమునకు నా అంతట నేనే యాహ్వానముక్కర లేకుండ వచ్చుచుండెదన"ని సరళహృదయులై బల్కిరి.

నిలయస్థాపకులలో నొకరైన శ్రీ కె. శేషయ్యగారు పంతులుగారి నంత పుష్పమాలలతో మంచి కొన్ని ఫలాదులను వెండిపళ్లెరమునం బెట్టి పంతులుగారికి సమర్పించిరి.

వారి రాకయందలి యుత్సాహముచే కళ్యాణి ఆంధ్ర జనసభ్యులగు శ్రీ సీతా సుదర్శనాచారిగా రప్పటికప్పుడు చేసిన కొన్ని పద్యములం జదివిరి. శ్రీ కొంతి కోగినాథంపంతులుగారు బొంబాయిలో పడిన కష్టములు జెప్పుటయందు చాల యర్థమున్నదనియు, యితరాంధ్రులకు మార్గదర్శకము లగుటకే యిట్లు విప్పిచెప్పిరనియూ మువ్వచించిరి.

ఆహ్వానమును దయతో నంగీకరించివచ్చిన శ్రీ పంతులుగారికిని, సభాధ్యక్షులు శ్రీ నారాయణరావుగారికిని కృతజ్ఞతాపూర్వక వందనములతో సమావేశము జయప్రదముగ ముగిసెను. రైలుస్టేషనువరకును ఆంధ్రజనులు సాగనంప, ఆదినము మెయిలులో పంతులుగారు మద్రాసుకు బయలుదేరిరి.

గంటి సత్యనారాయణ,
కార్యదర్శి, బొంబాయి ఆంధ్రనిలయము, పరేలు.

వృత్తాంతలేఖలు

గుంటూరు

(స్వకీయవిలేఖరి)

గుంటూరు—మాచర్ల రైలుమార్గము

జనవరి 8:— మాచర్ల రైలుమార్గము పూర్తిగాబడి రాకపోకలకు తయారుగానున్నది. జనేవరి 15-వ తేదీన మార్గము తెరువబడును. గవర్నరుగారు ఫిబ్రవరి మాసములో యిచటి కరుదెంచు సమయమున గుంటూరు రైలుస్టేషన్ నూతనపు మార్పులతో నిర్మింపబడుచున్న దానిని దెరచెదరు.

సాహితిసమితి

సాహితిసమితి 1917-వ సంవత్సరములో ప్రారంభింపబడి యువకులును, పండితులును ఉత్సాహవంతులును అగు వారితో నా సమితితరపున పలుగ్రంథముల ప్రచురింపబడుటయేగాక కొంతకాలము సాహితి యను మాసపత్రికను సభియను పత్రికను నతినిపుణతతో నిర్వహింపబడెను. ఆంధ్రసారస్వతమునకీసమితి యెన్నియో నూతనాలంకారముల నొసగూర్చి వాఙ్మయమున నూతనమార్గముల ద్రొక్కి-ఆధునిక కాలమునవిఖ్యాతిబడసినది. సమితియందురు శేర్చుకొనబడెడి వారలుగారు. విఖ్యాతులగు కాలు, చిత్రకారులు, నవలారచయితలు పండితులు నటులు యుండి వారివారి రచనలచే వర్తమాన ఆంధ్రవాఙ్మయ పోషకులవృష్టి నాకర్షించిరి. వారిసమితిలో విఖ్యాతులగు రావుసాహెబు గిడుగు రామమూర్తి పంతులు మున్నగువారు సభ్యులుగ నుండి యింగ్లండులోని ప్రెక్టెల్ఫిలోటు అనై బ్రదర్‌హుడ్ ను బోలియుండెను. సభ్యులలో పలువురు పలుభాషల నభ్యసించి ఆయాభాషలలోని గ్రంథరాజముల ఆంధ్రమునకు పరివర్తనజేసి ఆంధ్రవిజ్ఞానమున కనేకవిధములతోడ్పడిరి. వారి ప్రధాన కార్యాలయము తెనాలిలోగలదు. తెనాలి సంస్కృతకళాశాల ఉపాధ్యాయులును, పండితులును అగు శ్రీయుత టి. వి. వి. ఆర్. స్వామిగారు దాని కార్యదర్శి శ్రీ టి. శివశంకర శాస్త్రిగారు దాని సభాపతి - ఈసమితివారు నూతన తెలుగుసంవత్సరారంభమునుండి తిరిగి సభిని ద్వైమాసపత్రికగా ప్రచురించెదరని దెలియుచున్నది. ఈసమితి మూసివేయబడినదని బెజవాడనుండి ప్రచురింపబడిన వార్తలో సత్యము లేదు.

శ్రీ కృష్ణాశ్రమము-గుంటూరు

ఆశ్రమకులపతిగానున్న శ్రీ తిల్లావఝ్ఝుల శివశంకర శాస్త్రిగారు వారిపదవికి రాజీనామా నొసగిరి. పరిపాలనా సంఘము దానిని అమోదించెను.

పోలీసు సూపరింటెండెంటుగారి బదలాయింపు

గుంటూరుజిల్లా సూపరింటెండెంటుగారగు శ్రీ సంజీవ పిళ్లెగారు మద్రాసులోని సెంటుథామస్ మౌంటుకు బదలాయింపబడిరి. వారిస్థానే ఆర్. హ్యూం‌డోర్ గారు వచ్చిరి. శ్రీ పిళ్లెగారు యీ మండలమునకు వచ్చి ఒకవత్సరమైనను గాకపోయినను వారి పరిపాలన. పోలీసు యుద్యోగియులచేతనే గాక ప్రజాసమూహ మందరిచేతను మెచ్చుకొనబడెను.

నేరముల పట్టుకొనుటలో శ్రీ పిళ్లెగారు చాల దాకవక్యమును జూపిరి.

కడప

(ఒకవిలేఖరి)

మునిసిపల్ మీటింగు

కడప, జనవరి 8:—7 తేదిని కడప మునిసిపల్ ఆఫీసునందు మ-రా-రా-శ్రీ పి. శేషయ్యగారి అధ్యక్షతక్రింద మునిసిపల్ సభ జరిగెను. అందు తీర్మానింపబడిన విషయములలో కడప మద్దుకృష్ణసాలునందు బయాస్కోపు యేర్పాటు చేయుటకు డ్రాఫ్టు అగ్రిమెంటు ఒప్పుకున్నారనియు చాలకాలముగా మునిసిపల్ కౌన్సిలరుగాను కొన్ని దినములు మునిసిపల్ చేర్మెన్ గానువుండి యీ 4-వ తేది శనివారము చనిపోయినటువంటి పాలెం పాపయ్యగారివారసులకును బంధువులకు యీ కౌన్సిలు కృతజ్ఞత చూపుచున్నదని తీర్మానింపబడినవి.

మండల కాంగ్రెసు మీటింగు

కడపమండల కాంగ్రెసు మీటింగు, మ-రా-రా-శ్రీ కె. సుబ్రహ్మణ్యంగారి కడప, మద్రాసు రోడ్డున నం 7 దుగం యింటియందు యీ క్రింద కనుపరచిన విషయముల చర్చించుటకై జనవరి నెల 19-వ తేదిన, 8 గంటలకు జరుగునని మండలకాంగ్రెసు సెక్రెటరీగారు ప్రకటనగావించియున్నారు

1 జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటుగా నుండిన మ-రా-రా-శ్రీ కె కోటిరెడ్డిగారి రాజినామా

2 అఖిలభారత కాంగ్రెసు కమిటీవారి యిచ్చియున్న మ-రా-రా శ్రీ ఆర్కాటు పరశురామరావుగారి సంజాయిషీ,

3 లాహోరు కాంగ్రెసు తీర్మానములు

4 ఏప్రిల్ మాసములో ఒంటిమిట్టయందు ఒక ప్రత్యేక మండల జాతీయ మహాసభకు యేర్పాటుచేయుట

5 క్రొత్త అధ్యక్షుని యెన్నుకొనుట

6 క్రొత్త మెంబర్లను చేర్చుట, మరియు

7 ఇతరసంబంధవిషయములు చర్చింపబడును.

కోటిరెడ్డిగారి రాజీనామా

లాహోరు కాంగ్రెసు తీర్మానము ననుసరించి మద్రాసు లెజిస్లేటివు కౌన్సిలు, స్వరాజ్యపార్టీ డిప్టీ లీడరుగానుండిన శ్రీయుత కె. కోటిరెడ్డిగారు కౌన్సిలు మెంబరుపదవికి రాజీనామా పంపుచుంటూ కడప డిస్ట్రిక్టు కాంగ్రెసు కమిటీ అధ్యక్షపదవికిని, అఖిలభారత కాంగ్రెసు సంఘపు మెంబరు పదవికిని రాజీనామాలు పండిత జవహరిలాలుగారికిని నాగేశ్వరరావు పంతులుగారికిని పంపుకొనిరి. మండల కాంగ్రెసు కమిటి అధ్యక్షపదవికి రాజీనామాను సెక్రటరిగారికి పంపుచున్నారు.

ప్రకటన

రేపటిదినము వైకుంఠ ఏకాదశి పండుగ యగుటచే, ఆనాడు ఆంధ్రపత్రిక ప్రచురింపబడదు.

సంపాదకుడు.



రసెల్ గందరగోళము

ఇండియాసహాయమంత్రి యగు రస్సెలు ప్రభువుగారి విపులోపన్యాసము జూచినను, దేశములో గలిగిన అలజడి తగ్గు నని తోచదు. సంగ్రహ వార్తకును దీనికిని విశేషభేదము గనుపించదు. అధినివేశ స్వాతంత్ర్యమునకును సంపూర్ణస్వాతంత్ర్యమునకును ఎంచదగిన భేదము లేదనియు, ప్రస్తుతసమయమునందది యసంభవమనియు, వీరు నుడివినటుల, యీవినింగు స్టాండర్డు పత్రిక ప్రచురించుచున్నది. బ్రిటీషువారు దేశము నింతకాలమునుండియు పరిపాలించుచుండగ, మీ యంతట మీరే పరిపాలించుకొనుడని వెంటనే ప్రజలకు జెప్పి వదలివైచుటకు వీలు లేదని, రసెలు ప్రభువుగారు నుడివిన వాక్యముల వైఖరి, బర్కెన్ హెడ్డు ప్రభువుగారి ప్రసంగవైఖరి ననుసరించుచున్నది. ఇంపీరియల్ మతము వీరినిగూడ పూర్తిగ నావహించినదని చెప్పవచ్చును. ట్రస్టీ సిద్ధాంతమే వీరినిగూడ ప్రేరేపించుచున్నది. ఇంతకు పూర్వము, బ్రిటీషు అధికారులందరును భారతీయులను సోదరపాలితులని పిలుచుచుండిరి. బర్కెన్ హెడ్డు ప్రభువయినను అటులనే పలుకుచుండెను. రసెలు ప్రభువుగారుమాత్రము భారతీయులను తమ ఏలుబడిక్రిందనున్నవారని పిలిచిరి. తామే భారతదేశము నంతను పరిపాలించుచున్నటుల వీరు భావించిరి గాబోలు.

అయినను ఇట్టి నుడువుల గాంచి, భారతీయు లాగ్రహము చెంద బనిలేదు. ఏలనన, బ్రిటీషు అధికారుల మనోభావములనే వీరు వెల్లడిచేసియుండిరి. పెంపుడుకుక్క చనిపోవుటచే, వీరికి ఎట్టి పదజాలము నుపయోగింప వలయునో తోచకయున్నను. [illegible] వీరిని లేబరుపక్షము వారు నిరసింపవచ్చును. [illegible] సన్యాసులను వదలిన [illegible] వీరిని భారతీయు లభినందింపవచ్చును. సందిగ్ధ సమయములలో యుక్తిమాటలవలన నేమి ప్రయోజనము గలుగును? ఇవి ఆచరణకు రాని పలుకులు, వట్టి బూటకముల క్రింద పరిగణింపను. సందిగ్ధ పదజాలముతో దేశమునకు విపత్తి యున్నది. స్పష్టప్రతిపాదనములవలననే, బ్రిటీషువారును భారతీయులును ఒకరినొకరు గ్రహింపగలరు. హిందూదేశము పరాధీనస్థితిలో నుండునంతవరకు, మా క్రింద నుండువారని రస్సెలు ప్రభువుగారు భారతీయులను వర్ణించుటలో దోషము గనుపించదు. మర్యాదకిది భంగము కలిగించినటుల తలచినను, నిజస్థితిని దెలుపుట మేలేయయ్యెను. స్వరాజ్యమునకై తొందరపడవల దని, రస్సెలు ప్రభువుగారు భారతీయులను మందలించుచున్నారు. కారణమేమి? భారతీయుల కిరకను నడుచుటకే చేతగానపుడు, పరిగెత్తుట కెటుల సాధ్యమగునని, వీరు ప్రశ్నించిరి. యూరపు దేశవాసులు వస్త్రధారణమునే నేర్తురుగనపుడు, భారతీయులు ఉత్కృష్ట నాగరికముతో తులదూగి యుండిరని, చరిత్రను పఠించిన వారికి దెలియగలదు.

అమృతబజారు పత్రికా సంపాదకులుగ నుండిన కీ. శే. మోతీలాల్ ఘోషుగారు తెలిపియుండినటుల, భారతీయుడు ఎంత వయస్సువాడయినను, శాశ్వతపు శిశువే యగుచున్నాడు. ఇతడు లేవజాలడు, నడువజాలడు. ఇతరు లితనిని నడిపించుచునే యుండవలయును. అన్నము పెట్టుచునే యుండవలెను. ఏమాత్రము పట్టుదప్పినను, ఇతడు క్రిందపడి పోవుచుండును. కాని, ఎన్నటికిని, ఇతని శిశుత్వము వదలదు, బ్రిటీషువారు అంగరక్షకులుగ నుండవలయును. ఇంపీరియలిస్టులు తెలిపెడి శాశ్వత శిశుత్వ సిద్ధాంతమునే, రస్సెలు ప్రభువుగారును ప్రతిపాదించిరి. అందుచే నడుచుట నేర్చుకొనువరకు భారతీయులు పరుగిడగూడ దని, రస్సెలు ప్రభువుగారు శాసించుటబట్టి, అధినివేశ స్వాతంత్ర్యమున కయినను వారు అర్హులు గారని తేలుచున్నది. రస్సెలు ప్రభువుగారి ప్రసంగము గాంచిన, లేబరు పక్షమునకును కన్సర్వేటివు పక్షమునకును హిందూదేశమువిషయమున ఎట్టి అభిప్రాయభేదము లేదని తేలును. హిందూదేశమునకు స్వపరిపాలన మిచ్చుట తమ లక్ష్యమని మాత్రము వీరు నుడివిరి. ఈ లక్ష్యము చేరుటకు ఎంతయో కాలము గడువవలయు నని, వీరి ఉపమానముబట్టి గ్రహింపవచ్చును. లేబరుపక్షపత్రిక యగు డెయిలీ హెరాల్డు పత్రికయు, రస్సెలు ప్రభువు దూరాలోచన లేకుండ ప్రసంగించె నని తెలుపుచున్నది.

కాని, వీరి విపులోపన్యాసమును ప్రచురించిన "ఈవినింగు స్టాండర్డు" పత్రిక మాత్రము పట్టరాని సంతసము జెందుచున్నది. ఇర్విను ప్రభువుగారి ప్రకటనను అధినివేశస్వాతంత్ర్యలక్ష్యమును ప్రకటించినను, దాని నెప్పుడు జేయుటకు వీలగునో, వారు దెలుపలేదని, పత్రికోద్దేశ్యము. బహుశః యుగాంతమువరకని యూహించి యుండెననియు, రస్సెలు ప్రభువుగారు ఆలోచనను పూర్తిజేసి, త్వరలో అధినివేశ స్వాతంత్ర్యము చేకూరుననుభ్రమను దొలగించిరనియు, ఈవినింగు స్టాండర్డు పత్రిక దెలిపి సంతృప్తి జెందుచున్నది. లేబరు పక్షమునందలి తీవ్రవాదులు మాత్రము రస్సెలు ప్రభువును ఉద్యోగమునుండి వెంటనే తొలగింపవలెనని కోరుచున్నారట. ప్రాయశః వీరి స్థానమున కమాండరు కెన్వర్తీ గారిని నియమించు తలంపు లేబరు ప్రభుత్వమువారికి గలదన్న ఫ్రీ ప్రెస్సువారు తెలిపెను. కెన్వర్తీగారీసమయమున హిందూదేశమున పర్యటనము సలుపుచున్నారు. వీరికి ప్రభుబిరుద మొసగి, సహాయమంత్రిగ నియమించెదరని వదంతులు గలవు. ప్రభుత్వద్వారా ధమము మారనంతవరకు కెన్వర్తీగారు గాని, మరియితరులు గాని, హిందూదేశమున కెట్టిమేలు సలుపజాలరు. రస్సెలు ప్రభువుగారంత నిష్కర్షగ వీరు ముచ్చటింపకపోయినను, కెన్వర్తీగారి ప్రసంగములకు గూడ ఫలిత మిదియే యగును. రస్సెలుగారి ప్రసంగము, ఇండియామంత్రి యగు వెడ్జివుడ్డుబెన్ను గారికి మనోవ్యథ గలిగించెననియు, కామన్సుసభలో నీవిషయమై త్వరలో చర్చ జరుగుననియు, వార్తలు దెలుపుచున్నవి. రస్సెలు ప్రభువు ప్రసంగమువలన గలిగిన సందియములను తొలగింపవలయు నని, లేబరు పక్షమువారు కొందరు ఇండియామంత్రిగారిని కోరుచున్నారట. కాని, వారయినను, ఏమని చెప్పగలరు? తక్షణస్వాతంత్ర్యము నొసగెద మని, వారయినను వాగ్దానము జేయజాలరు. పార్లమెంటు లేబరు సభ్యులగు మేజరు గ్రహాం పోలుగారును, మాక్లేనుగారును, రస్సెలు ప్రసంగమును ఖండించుచు వ్యాసమును వ్రాసిరి. కన్సర్వేటివులు మాత్రము తమ సంతసము దెలుపుచున్నారు. ఈసందుజూచికొని, మార్నింగు పోస్టు పత్రిక మరింతగ చెలరేగుచున్నది. జీవరహితులగు మితవాదులను నమ్ముకొని ప్రయోజనము లేదనియు, వీరు అప్పుడప్పుడు ఉపయోగపడవచ్చుననియు, హిందూదేశమునందలి యూరపియనులయినను గాలి ఎటుల తిరిగిన నటుల తిరుగుచున్నారనియు, బ్రిటీషు పరిపాలన లేనిచో యూరపియను వర్తక మంతరించుననియు, మార్నింగుపోస్టు పత్రిక మందలించుచున్నది. ఇట్టి స్థితిలో భారతీయులు అధినివేశస్వాతంత్ర్యము పట్ల నాశను వదలుకొని, సంపూర్ణస్వాతంత్ర్యము గోరుట దోసమని ప్రాజ్ఞు లెంచజాలరు. మితవాదులయినను, ఈసమయమున కాంగ్రెసును అనవసరముగ నిందించి, కాంగ్రెసు సంఘమున కడ్డుతగులుట ఆత్మహత్య యగు నని, గ్రహించుట లాభకరము.

కాంగ్రెసు సభాధ్యక్షుని విజ్ఞప్తి

కాంగ్రెసు సభాధ్యక్షులగు పండిత జవహారిలాల్ నెహ్రూగారి విజ్ఞప్తిని సఫలపరచుట కాంగ్రెసు సభ్యులెల్లరధర్మ మగును. కాంగ్రెసు మహాసభ శాసనసభాబహిష్కారమును తీర్మానించినను, దీని ననుసరింప నవసరములేదని తలంచువారికి, జవహారిలాల్ నెహ్రూగారు తగినజవా బిచ్చిరి. బహిష్కార తీర్మానము కాంగ్రెసుసభలో నత్యధిక సంఖ్యాకులచే నంగీకరింపబడెను. దీనికి వ్యతిరేకముగ వోటు జేసిన వారు పంద్రెండుమంది యయినను లేరు. తీర్మానమునకు తెచ్చిన సవరణలన్నియు నోడిపోయెను. దీనిని ఏకగ్రీవముగ నంగీకరింపబడినతీర్మాన మని ఎంచవచ్చును. ఇట్టి తీర్మానము కాంగ్రెసు సభ్యులను బంధింపనిచో, ఏది బంధించునో తెలియదు. కాంగ్రెసు ఆదేశానుసారముగ కేంద్ర శాసనసభలలోను, రాష్ట్రీయ శాసనసభలలోను సభ్యులు పలువురు రాజీనామా లిచ్చిరని, అధ్యక్షులు దెలుపుచు, వీరు మరల ఎన్నికలకు నిలుచుట కాంగ్రెసు తీర్మానోల్లంఘనమే యగునని చాటిరి. కాంగ్రెసు సభాధ్యక్షుని ప్రకటనమునకు పిమ్మట, తమ సభ్యత్వమునకు రాజీనామా నిచ్చి మరల ఎన్నికలకు నిలువనెంచువారు, తమ ప్రయత్నము నింతటితో మానుకొందు రని నమ్మెదము. కాంగ్రెసును బలపరచుటకు ఎల్లరును పాటుబడుట యవసరము. నారిమనుగారు తమ సభ్యత్వమునకు రాజీనామా నిచ్చి, మరల ఎన్నికలకు

త్వము నిలువ దని ప్రచురించిరి. వీరిమార్గము నితర సభ్యులెల్లరును అనుసరించుట శ్రేయస్కరము. సింధురాష్ట్రమునందు కాంగ్రెసు సందేశమును వ్యాపింపజేయుటకు దృఢప్రయత్నములు జరుగుచున్నవి. ఇతర రాష్ట్రములు గూడ యిట్లులనే పాటుపడి, కాంగ్రెసుసందేశముగూర్చి ప్రజలలో ప్రబోధము సలుపుట యవసరము. అట్టిప్రబోధము సలుపుటకు నిరోధము జరుగు నని మాన్చెంగుపోస్టు ప్రతినిధి తెలుపుచున్నాడు. కాని, నిరోధములు స్వాతంత్ర్యోత్సాహమును వ్యాపింపజేయును గాని, తగ్గింపజాలవు. దేశనాయకత్వము నీసమయమున వహింప బూనుకొనిన, గాంధిమహాత్మునకు భారతీయులెల్లరును శక్తివంచనలేక తోడ్పడుట యవసరము. అహింసావాతావరణము వ్యాపించి నిర్మాణకార్యము నెరవేరుచుండుచో, శాసనోల్లంఘనమును తాము జయప్రదముగ నడిపింపగలమని గాంధిమహాత్ముడు విశ్వాసముతో బలుకుచున్నాడు. హిందూదేశమునం దిదివరకే అధినివేశస్వాతంత్ర్యము ఆచరణలోకి వచ్చెనని ఇండియామంత్రిగారు నుడివిన వాక్యములగూర్చి వ్రాయుచు, ఇదియే అధినివేశస్వాతంత్ర్యమగుచో, నిట్టిది దేశమున కక్కరలేదని, మహాత్ముడు తేటపరచెను. కాంగ్రెసు కోరిన స్వాతంత్ర్య మిట్టిది గాదు. బ్రిటీషుప్రభుత్వమువారిచే నియమింపబడిన ప్రతినిధులను విషయసభలకు పంపుట అధినివేశస్వాతంత్ర్య మనిపించుకొనదు. కాంగ్రెసు సభ్యులు అహింసావాతావరణమును వ్యాపింపజేయుటకును, నిర్మాణకార్యక్రమమును శ్రద్ధతో నిర్వహించుటకును బూనుకొనుచో, మహాత్మునికుత్సాహము గలుగును. అటు గాక, కాంగ్రెసుసభాదేశములను నిరసించుచు, అతిఉత్సాహముతో వీరు ప్రోద్బలుచ్చుచో, అనంతర కార్యక్రమము కొనసాగజాలదు. నిర్మాణకార్యక్రమాభివృద్ధి శాంతిసహిత శాసనోల్లంఘనమునకు తోడ్పడునని, గాంధిమహాత్ముడు ఘంటాపథముగ చాటుచున్నాడు. ప్రస్తుతసమయమున, శిక్షణ మవసరము. కాంగ్రెసు విధేయత ముఖ్యము. గాంధిమహాత్ముడును, పండిత జవహరిలాల్ నెహ్రూగారును, ఈ సమయమున పంపిన సందేశములను కాంగ్రెసుసభ్యులు సఫలపరచుచో, భావిపరిణామము గూర్చి శంక పొడమజాలదు.

తిరువాన్కూరు సహకారసమావేశము

నేటిదినము ప్రారంభమయిన తిరువాన్కూరు సహకారసమావేశమున కధ్యక్షత వహించి, వేమవరపు రామదాసుపంతులుగారు భావగర్భితమగు ప్రసంగము గావించిరి. దేశీయ సంస్థానములలో సహకారవ్యాప్తికి సాధనము లధికముగ గలవు. ఇక్కడ పాలకులకును పాలితులకును క్షేమలాభములలో సంఘర్షణము లేకుండుటచే, సహకారోద్యమము త్వరితముగ వ్యాపించుటకు వీలు గలదు. సహకారోద్యమమును తిన్నగ నడుపుచో, ప్రజలలో భావపరివర్తనము నిది గలిగించి, ఆత్మశక్తిని పెంపుజేయ గలదు. ఇట్టి స్థితియే గ్రామ పునర్నిర్మాణాదికార్యములకు తోడ్పడగలదు. తిరువాన్కూరు సంస్థానమునందు, సహకారోద్యమము త్వరితగతి వ్యాపించుచున్నది. విద్యావ్యాప్తిగూడ యిందుకు తోడ్పడుచున్నది. అయినను, తిరువాన్కూరువంటి సంస్థానములో, ప్రత్యేక సాంఘిక సహకార సంఘము లుద్భవించినందుకు, అధ్యక్షులు తమ విచారమును తెలిపిరి. కులతత్త్వము సహకారోద్యమమునకు ప్రతిబంధకమనియు, కుల సహకార సంఘములను నివర్తించుట యావశ్యకమనియు, రామదాసు పంతులుగారు హెచ్చరించిరి. సహకార ప్రచార ప్రబోధముల కేర్పాటు జేసినగాని ప్రయోజన ముండదని, అధ్యక్షులు తేటపరచిరి. పంచాయతిదారులకును, గ్రామసంఘ కార్యదర్శులకును శిక్షణ గఱపుటకు, ప్రత్యేకపు తరగతులను ఏర్పాటుజేయవలయు నని వీరి గోరిరి. నాన్‌క్రెడిటు సంఘములు చాల తక్కువగ నున్నవి. ఇవి చురుకుగ కొనసాగటపైననే, సహకారోద్యమోపయోగ మాధారపడియుండును. దేశీయ సంస్థానములం దిట్టి సంఘములు పెంపొందుట కవకాశములు పెక్కులు గలవు. గ్రామపునర్నిర్మాణమునకును, సహకారోద్యమమునకును గల సంబంధమును అధ్యక్షులు చక్కగ వివరించిరి. గ్రామనాయకు లవసరమనియు, గ్రామసముద్ధరణము నిమిత్తమై పాటుబడగలవారు గావలయుననియు, విద్యాధికు లిక్కార్యమునకై యావచ్ఛక్తిని వినియోగింపవలయు ననియు, అధ్యక్షులు గోరిరి. ఇతరదేశములలో సహకారోద్యమము దేశోన్నతికి తోడ్పడుచున్నది. హిందూదేశమునందు గూడ నట్టి స్థితి సమకూరునన్న, అధ్యక్షునకు విశ్వాసము గలదు. తిరువాన్కూరు ప్రభుత్వమువారు అధ్యక్షునిసందేశము నాచరణలోకి దెచ్చెదరుగాక యని కోరెదము.

శారదానికేతనము : సంక్రాంతిభిక్ష

గుంటూరునందలి శారదా నికేతన సంస్థకు సంక్రాంతిభిక్షను గోరుచు, ఆంధ్ర ప్రముఖులు పంపిన విన్నపమును స్థలాంతరమున ప్రచురించియుంటిమి. శారదానికేతనము స్త్రీలకు జాతీయవిద్య గఱపు సంస్థలలో కెల్ల శ్రేష్ఠమై తనరారుచున్నది. ఉన్నవ లక్ష్మీనారాయణగారును వారి ధర్మపత్ని యగు లక్ష్మీబాయమ్మగారును శారదానికేతనాభివృద్ధికై యావచ్ఛక్తిని ధారబోయుచున్న సంగతి తెలిసినవిషయమే. ఈ సంస్థ సలుపుచున్న యుపకారమును, నాయకులు పలువురు శ్లాఘించియుండిరి. శారదా నికేతనవ్యయమునకు కావలసిన మొత్తము, చందాలవలననే సమకూరవలయును. సంక్రాంతి భిక్షలు వీనియందు ప్రధానస్థాన మాక్రమించుచున్నవి. సంక్రాంతి, పర్వదినము. అట్టిపుణ్యదినమున, శారదానికేతనమువంటి జాతీయ విద్యాసంస్థ కొసగుదానము, మహత్ఫలము నొసగగలదు. శారదా నికేతనమునకు చందాలను ప్రోగుచేయుటకు విచ్చేసిన ఉన్నవ దంపతులకు చెన్నపురివారలు తగిన ప్రోత్సాహ మొసగ ప్రార్థితులు. స్త్రీవిద్యావశ్యకతను వివరింప నవసరములేదు. జాతీయవిద్యను స్త్రీలకు గఱపవలసిన యావశ్యకత మరింత యధికముగ గలదు. ఇట్టి కొరతను దీర్చెడి జాతీయసంస్థను ఆంధ్రులును తదితరులును పోషించి, తమధర్మమును నెరవేర్చెద రనియు, ప్రముఖులు గావించిన విన్నపము సఫల మగుననియు నమ్మెదము.

మాంచెస్టరు గార్డియను: తీరవాణిజ్యచట్టము

తీరవాణిజ్యచట్టముగూర్చి విచారించుట కేర్పడిన సమావేశము విఫలమయినందుకు, బ్రిటీషు పత్రికలు సంతసించుచున్నవి. మాంచెస్టరు గార్డియను పత్రికగూడ ఈకోటిలో జేరినది. జాతీయోద్యమము దెచ్చిపెట్టిన చెరుగులలో నిది యొకటి యని, ఈ పత్రిక చాటుచున్నది. అధినివేశస్వాతంత్ర్యము ద్వారా హిందూదేశము ఆత్మరక్షణకు గడంగజాల దని, బ్రిటీషు ప్రముఖులును, బ్రిటీషు పత్రికలును తీరవాణిజ్యచట్టముపట్ల నవలంబించుచున్న వైఖరి దెలుపకనే దెలుపుచున్నది. పూర్ణస్వరాజ్యవాంఛ నిట్టిసందర్భములు బలపరచక మానవు.

సతీంద్రనాథసేనుగారు ధరావతును చెల్లించుట

విడుదలయాజ్ఞ జారీచేయబడుట

కలకత్తా, జన 8:— బారిసాలు సత్యాగ్రహోద్యమ నాయకులగు శ్రీ సతీంద్రనాథసేనుగారు తాత్కాలికముగా నిర్బంధమునుండి వెలివచ్చుటకు వలయు ధరావతును జేసి చెల్లించిరి. కలకత్తాపట్టణ ప్రధానదండనాధికారి తీర్పుచెప్పుచు, విచారణ జరుగనున్నప్పుడు వారు హాజరు కావలయును. బారిసాల జమీందారులయినట్టియు కొంతకాలము శాసనసభ్యులుగా నుండియున్నట్టియు జోగేంద్రనాథ మిత్రగారు, సతీంద్రనాథసేనుగారికి జామీనుగా నిలచిరి. దండనాధికారిగారి విడుదలయాజ్ఞ తరువు బారిసాలు కారాగృహమునకు పంపబడెను. (అ. ప్రె.)

సతీంద్రనాథసేనుగారికి శరీరములో దక్షిణభాగమునందు పక్షవాతముగా నున్నందున, వైద్యులు వారికి వెంటనే కారాగృహమునుండి విముక్తులవుడని సలహానిచ్చియుండిరి. అందుచే వారు పైధరావతును చెల్లించిరి. ప్రభుత్వ న్యాయవాది బారిసాల జమీందారుగారి జామీనుపత్రమును పరీక్షింపవలసి యున్నది. (ఫ్రీ ప్రె.)

పూనా పార్వతీదేవాలయము

పోలీసుసహాయమున తెరచియుంచబడును

సత్యాగ్రహభయము

పూనా, జన 9:— అస్పృశ్యులు ప్రారంభించిన సత్యాగ్రహమునకు వెఱచి ఉన్నతజాతివారికి గూడ ప్రవేశము లేనట్లు రెండువారాలనుండి మూయబడిన పార్వతీదేవాలయమును ప్రభుత్వమువారు పోలీసుసంరక్షణ మొసంగినచో ఉత్తమజాతులవారికి మాత్రము తెరువబడునని ప్రధానట్రస్టీ సర్దారు మజుందారుగారు తెలుపుచున్నారు. ఈ విషయమున పూనాకలెక్టరుగారితో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుచున్నారు. (ఫ్రీ. ప్రె.)

కార్మిక రాయబారకమిషను 9 వ తేదీన ఫోర్టుటు చేరను. అచట దేయాడుకోటల కూలీల పాత్యయమునకై కొని 14 వ తేదీన షిల్లాంగు పోవును. అసిస్టెంటు కమిషనరు భార్య శ్రీమతి ఉత్తరు రహీమానుగారు రాయబారి కార్మికసంఘ సహాయ సభ్యురాలుగ వీరోయరాష్ట్రమున నియమింపబడెను.

భారత సైన్య కాంగ్రెసు

ఈ సభయొక్క వ్యవసాయకాధ్యక్షునిగ 1931 సం॥ మునకు సర్ టి. విజయరాఘవాచారిగారు ఎన్నుకొనబడిరి.

వీరారు ఉల్లిపు పర్యవేక్షకమిషనునందు సభ్యులగు కె. యస్. నాయుగారి స్థానే సాల్టుపెలంటాటు రా. బ. అమరనాథు చాట్టర్జీగారు నియమింపబడిరి.

కెపూరామానునందు యుద్ధమున చనిపోయిన గూర్ఖా సైనికుల 9 వ స్మారకచిహ్నమును భారతసేనాధిపతి 9 వ తేదీన స్థాపించెను.

అగ్నికుల క్షత్రియ మహాసభ

తృతీయసమావేశము - చోరంపూడి

బందరు, నరసాపురం, భీమవరం, కైకలూరు తాలూకాల అగ్నికుల క్షత్రియ తృతీయ మహాసభ జనవరి 1,2 తేదీలందు కృష్ణాజిల్లా కైకలూరు తాలూకా చోరంపూడి గ్రామమునందు ప్రత్యేకముగ వేయబడిన పందిరిలో అత్యంత వైభవముగ జరుపబడెను. ఈ సభకు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, జిల్లాల గ్రామములనుండి విశేష సంఖ్యగల ప్రతినిధులు విచ్చేసిరి. ఈ సభకు బందరు నివాసులును, ఆంధ్ర యూనివర్సిటీ సెనేటు సభ్యులును, ఆంధ్ర అగ్నికుల క్షత్రియ మహాసంఘమునకు కార్యదర్శియును, అగు మహారాజశ్రీ పెదసింగు వెంకటనారాయణ వర్మగారు అధ్యక్షత వహించిరి. 1 వ తేదీ మధ్యాహ్నం 1 ఘంటకు సభాధ్యక్షులను ప్రత్యేకముగ నేర్పరచిన వసతి భవనమునుండి మంగళ వాద్యములతో నూ పురవీధి నుండి సభాశాలకు భారతమాతకు జే, అగ్నికుల క్షత్రియ మహాసంఘమునకు జే అను సాంఘికు లొనర్పు ఉత్సాహశబ్దములు ప్రతిధ్వనింప సభాశాలకు గొంపోయిరి. సభ కీనాడు సుమారు మూడువేలకు మించిన సభ్యులు ఆసీనులగుటచే చూపరుల కమితోత్సాహము పెంపొందించెను. ప్రారంభమున శ్రీ రామమూర్తి వర్మ, కన్నా జగన్నాథం వర్మగార్లు దైవప్రార్థన గావించిరి. బొడ్డు నరసింహమూర్తి వర్మ, పొన్నమండ జనార్దనస్వామి వర్మ, బొడ్డు సూర్యనారాయణవర్మ, బొడ్డు ఆదినారాయణ వర్మగార్లు (నరసాపురం) జాతీయ గీతములను పాడిరి. తదుపరి చోరంపూడి గ్రామ మునసబును, కైకలూరు తాలూకాబోర్డు, కృష్ణాజిల్లా బోర్డుల మెంబరును, ఆహ్వాన సంఘాధ్యక్షులును అగు మహారాజశ్రీ వల్లభుని తాతయ్య వర్మగారు స్వాగతోపన్యాసము గావించిరి. పిమ్మట అధ్యక్షులు ప్రారంభోపన్యాసము గావించి సభ్యులెల్లర నానంద నిమగ్నులను జేసిరి. ఆవెనుక కార్యదర్శి నివేదిక చదువబడెను. తరువాత అగ్నికుల ప్రబోధిని పత్రికా సంపాదకులు శ్రీ వత్సరాజాగారు (కాకినాడ) కన్నా జగన్నాథం వర్మగారు (పుల్లపూడి) చిప్పల చెంచురామయ్య వర్మగారు (నాయుడుపాలెం) వల్లభుని తాతయ్య వర్మగారు (చోరంపూడి) రామాని గంగరాజాగారు, వడపటి వెంకటసుబ్బయ్య వర్మగారు (బందరు) కొప్పాడ సాంబశివమూర్తి వర్మగారు (నరసాపురం) బొడ్డు సూర్యనారాయణవర్మగారు, తిరుమాని వెంకటరెడ్డి వర్మగారు (మొగలితుర్రు) వడకదటి నాగభూషణరావు వర్మగారు, జెల్లా గోవిందరావు వర్మగారు, అనరిగడ్డ శేషయ్య వర్మగారు, (బెజవాడ) కొపనాతి హనుమానులు వర్మగారు, పాలెపు సుబ్బారాయుడువర్మగారు (కాకినాడ) బ్రహ్మశ్రీ బ్రహ్మానంద నాయకరుగారు (ముత్యాలపల్లి) చింతా కుటుంబరావు వర్మగారు (బెజవాడ) మొదలగువారు సాంఘికాభివృద్ధికరమగు అనేక విషయము లుపన్యసించిరి. రాత్రి 8 గంటలకు యానాటిసభ అత్యంతోత్సాహముతో ముగింపబడెను. 2 వ తేదీ గురువారం ఉదయం 8 ఘంటలకు తిరిగి మహాసభ సమావేశమై తీర్మానములు గావింపబడెను. ఆయా తీర్మానముల ననుసరించి అనేకులు మహోపన్యాసములు గావించిరి. సభాధ్యక్షులు తమ సహజ వాక్చాతురతతో అనేక విషయములం దుపన్యసింపుచు అతి శాంతముతో కార్యక్రమము నడపించి సాంఘికులెల్లరి స్తుతికి పాత్రులైరి. మధ్యాహ్నం 12 గంటలకు జయజయ శబ్దములతో సభ ముగింపబడెను. సభకు వచ్చిన ప్రతినిధి ప్రేక్షకు లెల్లరకును మిగుల ఉత్సాహ ప్రాప్తులై యా రెండు దినములును యాతిథ్య మొసంగిన ఆహ్వాన సంఘమువారు సాంఘికులకు స్తవనీయులైరి.

తీర్మానములు

(1) పారసాడు సభా తీర్మానముల నీసభవారు బలపరుచుచున్నారు.

(2) ఆంధ్ర అగ్నికులక్షత్రియ మహాసంఘమునకు అనుబంధముగా నెలకొల్పబడిన జిల్లా, ఫిర్కా, తాలూకా, గ్రామ, సంఘములయొక్క సభ్యుల చందా ధన మంతయును యామహాసంఘనిధికి జేర్చి ఆయా సంఘములకు కావలసిన సహాయములను మహాసంఘమునుండి పొందుట.

(3) మహాసంఘ వార్షికోత్సవము నరసాపురంలో జరుపుటకు సంఘజు లెల్లరు సాధ్యమైనంతత్వరలో తగు సహాయము చేయుట.

(4) మన మహాసంఘమునకు అన్నిజిల్లాలకు చెందిన కార్యనిర్వాహకవర్గమును సాధ్యమగునంత త్వరలో నేర్పరచి రిజిష్టరు చేయించుట.

(5) నెల్లూరు, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, జిల్లాల కాలువలలో నడపు పడవలవారికి గల సుమార్లు చిక్కులను తొలగించుటకు యొక నావికా మహాసంఘము నేర్పరచుటకును, అందుకొరకు వచ్చే ఫిబ్రవరినెలలోగాని, మార్చినెలలోగాని బెజవాడ పట్టణమున ఆంధ్ర దేశ డెల్టానావికా మహాసభను జరుపుటకును, యామహాసంఘనిధికొరకు 20 టన్నులకు మించిన పడవ ఒక్కొంటికి అయిదు రూపాయీలును, 20 టన్నులు మొదలు 11 టన్నుల వరకుగల పడవ ఒక్కొంటికి మూడు రూపాయిలును, 10 టన్నులుగల పడవ ఒక్కొంటికి రెండు రూపాయీలును, వంతున ఆయాపడవల యజమానులవద్దనుండి నిధిని వసూలుచేయుట.

(6) మనకులజులు విశేషజనులు కడుపేదస్థితిలో నుండుటచే భూములను సంపాదించుకొనుట చాల దుస్తరముగుట గాన ప్రస్తుతము గయాలుగా నున్న భూములను మన సాంఘికుల కిచ్చుటకు శ్రీ ప్రభుత్వమువారికి దెలుప మన మహాసంఘము (కార్యస్థానము బందరు) వారిని కోరుట.

(7) మద్యపాన నిషేధము కొరకు ప్రభుత్వమువారు ఏర్పరచిన నిధినుంచి కొందరు అగ్నికులక్షత్రియ ప్రచారకులను నియమించుటకు శ్రీ ప్రభుత్వమువారిని కోరవలసినదని మన మహాసంఘమువారిని హెచ్చరించుట.

(8) (a) అగ్నికులక్షత్రియులలో ఉన్నతవిద్యల నభ్యసించినవారు చాల తక్కువగ నున్నారుగాన, ఉన్నతవిద్య నభ్యసించు విద్యార్థులకు తగు సహాకార మొనర్పవలసినదని, సాంఘికు లెల్లరను,

(b) కాకినాడలో మల్లాది సుబ్రహ్మణ్యం నాయకరుగారి అగ్నికులక్షత్రియ విద్యార్థినిధినుండి ఉన్నత విద్యాభ్యాసకులకు యొక్కువ సహకార మొనర్పవలెనని యానిధి ట్రష్టీసుమువారిని కోరుట.

(9) అంతర్వేది గ్రామంలో శ్రీ నృసింహస్వామివారి ఉత్సవసమయములందు అగ్నికుల క్షత్రియుల ఉపయోగముకొరకు ఒక వసతిగృహమును (సత్రం) కట్టించుటకు సాంఘికు లెల్లరు సహాయపడవలెను.

(10) అగ్నికులక్షత్రియ బాల బాలిక లెల్లరకును ప్రాథమికవిద్య నిర్బంధముగా గరపింపవలెనని అన్ని జిల్లాలందున్న అగ్నికుల క్షత్రియులను గోరుట.

(11) అగ్నికుల క్షత్రియులు నివసించియున్న ప్రతి గ్రామమునందును పంచాయితీల నేర్పరచుకొని తద్వారా ఆయా గ్రామవ్యవహారములను పరిష్కరించుకొనవలెను.

(12) బెజవాడలో జరుగుచున్న యిసుక వ్యాపారమును రాబోవు సంవత్సరము ఆంధ్ర అగ్నికుల క్షత్రియమహాసంఘము తరపున జరుపుటకును, సదరు వ్యాపారమునకు పడవల యజమానులెల్లరు తోడ్పడి ప్రతివారును ఆసంఘమునకే సొమ్ముచెల్లించి రసీదులు పొందవలెను.

మన సాంఘికాభివృద్ధికొరకు అకుంఠిత సేవజేయుచున్న మన 'అగ్నికుల ప్రబోధిని' పత్రికకు స్వంత ప్రెస్సు లేకపోవుటవలన పత్రిక సకాలమునకు బంపుట కష్టముగుచున్నదిగాన మన పత్రికకు స్వంత ప్రెస్సు కొనుటకు అగ్నికులక్షత్రియు లెల్లరు తోడ్పడవలెను.

వల్లభుని చెన్న కేశవరావువర్మ
కార్యదర్శి.

నెల్లూరుజిల్లా జమీందారీ రైతుల సంఘము

పొదిలి, దర్శిలో ప్రచారము

నెల్లూరుజిల్లా జమీందారీ రైతు సంఘ శ్రీయుతులు పొణకా పిచ్చిరెడ్డి ఎం. ఏ. బి. యల్., దేశిరెడ్డి శేషారెడ్డి (గూడూరు) నెల్లూరు వెంకట్రామానాయుడు, బద్దెల్లాని వెంకటనారాయణ రెడ్డి (కోటపోలూరు) వేనాటి రామస్వామిరెడ్డిగారు (చేనికుంట) చిట్టమూరు వెంకటసుబ్బారెడ్డి మనుబోలు) లింగారెడ్డి జ్వాలారెడ్డి (ఈతముక్కల) కాకాణి సీతారెడ్డి వెంకటసుబ్బారెడ్డి మొదలగు వారు నెల్లూరునుండి బయలుదేరి వెడలిరి. ఈనెల 2 తేది నాడు పొదిలిలో బహిరంగసభ జరిగెను.

శ్రీయుత రావు బహద్దూర్ అయ్యంకి సుబ్బకృష్ణరావు పంతులుగారు వచ్చియుండి ఆ సభకు అగ్రాసనత వహించిరి. సుమారు 5000 జనమునకు పైగా కూడిరి.

అగ్రాసనులవారు వారి ప్రారంభోపన్యాసములో శ్రీ కేశవ్యాపారదాస్ మహారాజుగారు, వారి సోదరులు చనిపోయిన సంవత్సరము, తొలి ఏర్పాటు ప్రకారము గడిచినదనుట అప్పటికే రాజాలకపోయినది చెప్పి, జమీందారీ రైతుల సంఘము దాని ఆవశ్యకతను గూర్చియు, ఎస్టేటు ల్యాండు యాక్టు సవరింపు చాలా కాలముగా అమలులో పెట్టక గవర్నమెంటువారు ఆపి పెట్టుటను గూర్చియు విపులముగ చెప్పిరి.

అనల జమీందారీలలోని నీటివసతులయొక్క దుస్థితిని గురించి శ్రీ బద్దెల్లాని వెంకటనారాయణరెడ్డిగారు ఉపన్యసించిరి. జమీందారీ రైతుల దుస్థితిని గురించి శ్రీ దేశిరెడ్డి శేషారెడ్డిగారు ఉపన్యసించిరి. పిమ్మట నెల్లూరు వెంకట్రామానాయుడుగారు జమీందారీ రైతుల సంఘము దాని ఉపయోగముల గూర్చి చెప్పి అందరు సంఘములో సభ్యులుగా చేరవలసినదిగా హెచ్చరించిరి. అంతట ప్రేక్షకులలోని కొందరు సంఘసభ్యులుగా చేరిరి. సభవారలు ఈ క్రింది ముఖ్యమైన తీర్మానములు గొప్పవారిచే ఉపపాదింపబడి ఏకగ్రీవముగా ఆమోదింపబడినవి.

తీర్మానములు

"ఎస్టేటు ల్యాండు ఆక్టును సవరణ చేయుటకు ఒకబిల్లును ప్రవేశపెట్టెద మని వాగ్దత్తము చేసియుండియు ప్రభుత్వము వారు అవిషయమై శ్రద్ధవహింపక యుండుటను గూర్చి తమ అసంతృప్తిని తెలియపరచుచూ శాసనసభ్యులను త్వరలో ఆ విషయమై ఒక తృప్తికరమైన బిల్లును ప్రవేశపెట్టవలయునని ఈ సభవారు ప్రార్థించుచున్నారు."

"జమీందారీలలోని చెర్వులు మొదలగు నీటివసతుల వసతులను కొన్ని తరములనుండి మరమ్మతులు చేయక జమీందారులు కేవలం అశ్రద్ధతో వూరకుండుటను గూర్చి తమ దుఃఖమును తెలియజేయుచూ, ఈ పనులు చేయునట్లు జమీందారులకు ఒత్తిడి కలుగజేయవలసినదిగా ఈ సభవారు ప్రభుత్వము వారిని ప్రార్థించుచున్నారు."

"శ్రీ శ్రీ వెంకటగిరి కుమారరాజాగారు తమ పొదిలి గ్రామం [illegible] దొంగ [illegible] వచ్చే [illegible] ఏర్పాటు చేసెదనని వాగ్దానము [illegible] [illegible] సభవారు ప్రార్థించుచున్నారు."

"కొన్ని పరిస్థితులలో [illegible] కలుగజేయుట చట్టము సవరించు సదుద్దేశముతో శ్రీ [illegible] మహారాజుగారు [illegible] బలపరచి [illegible] ఆట్టిబిల్లు రైతులకు చాలా అవసరముకాబట్టి ప్రభుత్వమువారును శాసనసభ్యులును అందు [illegible] రైతులకు [illegible] మని వాగ్దానములు [illegible] జిల్లా ప్రతినిధులను ఈ బిల్లుకు అనుకూలముగా [illegible] ఓటును ఇవ్వవలసినదని ఈ సభవారు ప్రార్థించుచున్నారు."

"నెల్లూరు జిల్లాలో [illegible] ఉత్తరభాగమున జమీందారీ రైతుల సంఘం [illegible] కలిసినట్లుగా ఈ సభవారు తీర్మానించుచున్నారు. [illegible] మునకు కార్యస్థానము ప్రస్తుతము పొదిలిలో గాని, దర్శిలో గాని ఉండవలసినట్లు తీర్మానింపబడినది."

ఈపై అయిదుతీర్మానములు ముఖ్యముగా ప్యాసు చేయబడినవి. శ్రీయుత రావుబహద్దూరు అయ్యంకి సుబ్బకృష్ణరావు పంతులుగారు పై తీర్మానములన్నియు ఏకగ్రీవముగా సభ్యులచే ఆమోదింపబడియుండుటను సూచించుచు తమ ఉపసంహారోపన్యాసమున సభాకార్యములు చక్కగా తృప్తికరముగా జరుగుటకు తమసంతోషమును తెలుపుచు జమీందారీ రైతులు వట్టి తీర్మానములతో గాక కార్యరూపమున పట్టుదలతో పని చేయవలయునని కోరిరి.

అంతట సభ ముగిసినది. పొదిలిలో శ్రీ కాటూరి వెంకటనరసప్పనాయుడుగారు (జమీందారీ రైతుల సంఘ ఉపాధ్యక్షులు) వచ్చినవారికి భోజనవసతుల నేర్పరచిరి.

పిమ్మట అందరును బయలుదేరి, దర్శి కేలాగాకు ప్రయాణమైరి. (ఒక విలేఖరి)

మదరాసు మార్కెట్ రిపోర్టు

(10-1-30)

సీమజవ్వళి దినుసులు

బెరుసు గజముల పీస్ ధరలు	రు.అ.పై

గాడా ఒమల్లు:—"ముంగిసమార్కు" 22 × 22 (బి) రు 7-15-0 సాధారణరకము రు 7-5-0 "సింహము" 22 × 22 (బి) రు 7-11-0 సాధారణరకము రు 7-1-0 "ఇంజను" 22 + 22 (బి) రు 7-11-0 "సింహము పాము" 22 + 22 (బి) రు 7-10-0 సాధారణరకము రు 7-0-0 "ఆమెబాను" 22 + 22 (బి) రు 7-11-0

నలుపు:—"ముంగిస" 22 + 22 (బి) రు 9-0-0 సామాన్యరకము రు 7-15-0 "సింహము" 22 + 22 (బి) రు 8-7-0 సామాన్యరకము రు 7-10-0 "సింహము, పాము" 22 + 22 (బి) రు 8-7-0 సామాన్యరకము రు 7-9-0 "ఆమెబాను" 22 + 22 (బి) రు 8-6-0 సామాన్యరకము రు 7-8-0 "ఏనుగు" 22 + 22 (బి) రు 8-5-0 సామాన్యరకము రు 7-7-0.

అవమల్లు:—1708 (సెట్) రు 12-0-0 1508 రు 11-8-0 1808 రు 10-10-0 నైం 4 రు 6-7-0 నైం 5 రు 7-8-0 78078 రు 7-9-0 ఱ. ఱ. 78 రు 7-10-0

శాలు

40 అంగుళాల (సీమ 5 పొ కట్టలు)—...త్రీ రు 5-7-0 బలువ (కొంగ) చలువ(ఎనిటీ క్యాట్)రు 6-12-0 చలువ(నాగకన్యక) రు 6-0-0 చలువ(గుప్తి) రు 6-5-6 చలువ (గద్దకెండా) రు 6-0-0 కచ్చగుత్తము (ఎల్లు) రు 7-6-0 ఱ. రెడ్ సిల్క్ స్టికర్ ఆనాణి రు 8-6-0.

40 జపాను (పదిపొడవులకట్టు) అయిదు నక్షత్రములు గలర్ శాల్ రు 10-7-0. పెరుచి రు

60 సీమ (5 పొడవులకట్టలు)— అడ్మైర రు 14-4-0

(ఎల్లు) "గాట్లేలంకల" మార్కు	రు 14 8 0
జుదుకొరము రు 8 4 9 పెద్దగడియారము	రు 7 11 0
పాల్లుకట్లు	రు 8 0 0
పిన్నిలు	రు 7 12 6
పిరాబండ్లీ	రు 8 0 0
తెల్ల "బంగారు"	రు 9 14-0
ఇండియా బ్రిటానియామార్కు	రు 9 13-0
ఇత్తడిరేకులు—(డిటి టేక్)	రు 247 0-0
డిటో (కూపాయర్)	రు 242-0 0
రాగిరేకు	రు 329-0-0
డిటో	రు 330-0 0

కిరొసిను నూనె వెల—

సిల్క్ ఫిష్ ("దెబ్బ") రు 11 3-0

జర్మను "స్టార్" రు జర్మను "టైగర్" రు 9 8-0

క్యారమూటలయొక్క ధర—

జావా "రజి" రు 24-1-0, ఫిబ్రవరి 24-2 0

వనెసగ నూనె

పీపాలలో రు 95

గుడము

(మిల్ డెలివరి) రు 101

ఎనుము సింతోలు రతి 1-కి ధరలు

ఆవుతోలు(8 టు-9) "ఆగ్రాకంబ్రేన్"	రు 0-14 6 టు 0 15 0
,, (రేకర) ,,	రు 1-1 0 టు 1-1-6
,, (7-9) బెంగుళూరు	రు 0-15-0 టు 1-0 6
,, (రేకర)	రు 1-1 3 టు 1-1 9
,, 6¾ టు 8¼ బెజవాడను	రు 0-15 6 టు 1-0-6
(6¾టు7¼)విజయనగరము	రు 0-15 8 టు 1 0 6
,, (7 టు 7¼) ఏలూరు	రు 0 15-8 టు 0 15 6
గొర్రెతోలు	రు 0-9-6 టు 0-10-6
గొబ్బరతోలు	రు 1-1 8 టు 1-1 9
దుబారతోలు	రు 1 9 6 టు 1-11-6
మేకతోలు (పదునుచేసినవి) "ప్రైము"	రు 2-6-0 టు 2-8 6
,, ,, "మీడియము"	రు 2 4-0 టు 2 6 0
గొర్రెతోలు ,, "ప్రైము"	రు 2-11 0 టు 2 12 0
,, ,, "మీడియము"	రు 2-5-0 టు 2 6 0
,, ,, "మటివాడ మీడియము"	రు 2-0-0 టు 2-4 0

వెండి బంగారముల ధరలు

సవరను 1 కి (టోకుధర)	రు 18 6 8
బంగారము (ఇంగ్లీషుబార్) తులం 1 కి	రు 21-12 0
,, (మింటు బార్) ,,	రు 21-6-0
వెండి బార్ 100 తులములు	రు 49-13-0

న్యాయస్థానవార్తలు

రు 2,00,000 లకు మానసష్టపు దావా

న్యా. పాండలేగారి సమక్షమున

చెన్నపురి హైకోర్టునందు నేడు న్యాయమూర్తి పాండలేగారు నర్సారావుపేట జమీందారు శ్రీరాజా మలరాజ వేంకటనరసింహారావు బహద్దర్ గారు వెంకటగిరి మహారాజాగారగు సర్ రాజా వెలుగోటి గోవిందకృష్ణ యాచేంద్ర బహద్దర్ గారిపై దెచ్చిన నష్టపు దావాను విచారించిరి. వాదులగు నర్సారావుపేట జమీందారుగారి కుమార్తెను ప్రతివాదులైన వెంకటగిరి మహారాజాగారు తమ పెద్దకుమారునికి చేసికొందుమని వాగ్దాన మొసరించి, ఆవాగ్దానమును చెల్లింపలేదను కారణమున వాదులు పైదావాను తెచ్చిరి. 1919 సం॥ ఫిబ్రవరి నెలలో వివాహమునకై యిట్టి ఒడంబడిక గావింపబడెననియు, వెంటనే ప్రధానముగూడ జరుపబడెననియు, పిదప వాదియు నతని కుమార్తెయున్ను చెన్నపురియందు వెంకటగిరి రాజాగారి "తన్మరక" భవనమందు నివసించుటకు ప్రతివాదులచే ఆహ్వానింపబడిరనియు, 1919 సం॥ అక్టోబరుమాసమువరకచట నివసించియుండిరనియు, వాదులయొక్క వాదనమైయున్నది. పిదప ప్రతివాదులతరపున "మద్రాసుమెయిలు" పత్రికయందు ప్రతివాదికుమారుని వివాహము అనివార్యములగు కారణములచే ఆగిపోయిన ట్లొక ప్రకటన గావింపబడెను. అంతట వాది ఈవిషయమై ప్రతివాదులకు వ్రాసిరి కాని, ప్రతివాదిమాత్ర మందులకు జవాబు వ్రాసియుండలేదు. 1920 ఆగష్టుమాసమునందు ప్రతివాదులు ఒడంబడిక సరియైన ఆధారముకలది గాదనియు, తమ కుమారుని ఆమోదమును బడయనందున కాంట్రాక్టు చెల్లదనియు, తెలుపుచు వాదులకు బదులు వ్రాసిరి.

అందుపై వాది నర్సారావుపేట జమీందారుగారు చెన్నపురియందు నిరసించినందులకైన ఖర్చులకుగాను రు 40 వేలున్ను ప్రతిష్ఠాభంగమునకుగాను, రు 60,000 లున్ను, రెండవ పెండ్లికుమారునకుగాను చెల్లించిన మొత్తము రు 1, 00,000 లకుగాను ప్రతివాదులపై నష్టము కోరిరి.

న్యాయమూర్తి పాండలేగారు ఇరుపక్షముల వాదనలు విని, కాంట్రాక్టు ఉభయులకును జరిగెననియు, ప్రతివాదులతరపు వాదనకు తగినంత ఆధారములేనందున రెండవ పెండ్లికుమారునకై చెల్లించిన రు 1,00,000 ల ఖర్చులనుమాత్రము నిరాకరించి, మిగత లెంటిని అఫీషియల్ రెఫరీగారికి తెలియజేసిరి. వారి రిపోర్టు వచ్చినపిదప తీర్పుచెప్పబడు ననిరి.

పి. వెంకటరమణరావు, వై. గోవిందరాజులు, ఏ. వెంకటాచలంగార్లు వాదులతరపునను, అల్లాడి కృష్ణసామి, యం. సుబ్బరాయ అయ్యరు, యం. వెంకటసుబ్బయ్యగార్లు ప్రతివాదులతరపునను వాదించిరి.

* * * *

హత్యకేసు

తయిపెట్టి హింస్ర అనుమానికముతో తలపైబాదమోదిన నేరముపై తూర్పుగోదావరిజిల్లా సెషన్సుజడ్జిగారిచే ఇండియన్ పీనల్ కోడ్ 325 సెక్షనుక్రింద 2½ సంవత్సరముల శిక్ష విధింపబడిన పి. వీరాసామి మరిముప్పురు ముద్దాయిలతరపున హైకోర్టునందు అపీలుచేయబడెను. కె. యస్. జయరామఅయ్యరుగారు అపిలుదార్లతరపున వాదించుచు ప్రభుత్వసాక్ష్యమందలి అసంబద్ధవిషయములను వెల్లడించిరి. న్యా. పాండలేగారు 8 వ ముద్దాయిని విడుదలచేసి మిగతవారలపై శిక్షను 2½ సం॥ నుండి 18 మాసములకు తగ్గించిరి.

శృంగేరి విద్వన్మహాసభ

ఆంధ్రగ్రంథ విమర్శనము

ఆంధ్రభాషావిభూషిత బిరుదము నొసగుట

శృంగేరి 7-1-1920 సం॥రం బుధవారంనాడు జగద్గురు అఖండ ప్రజ్ఞావంతులును చతుర్భాషా ప్రవీణులును కవిశ్రేష్ఠులును అగు మహామహోపాధ్యాయ బ్రహ్మశ్రీ యస్. కుప్పుస్వామి శాస్త్రులవారి యధ్యక్షతక్రింద నొక విద్వన్మహాసభ సమావేశమాయెను. సభకు పి. సుబ్బారావుపంతులుగారు, సి. హెచ్. వెంకటశాస్త్రిగారు, రావుసాహెబు జి రామమూర్తి పంతులు బి. ఏ. బి. యల్. గారు, యం. వెంకటరమణాచార్యులుగారు కావ్యకంఠ క వ్యాసికేత శర్మగారు మొదలగు పండితోత్తములును ఆంగ్లవిద్యావిశారదులును తరలివచ్చియుండిరి. అధ్యక్షులు తమ ఉపన్యాసమునందు ఆంధ్రకవుల పూర్వపు దౌన్నత్యమును గూర్చియు ఆంధ్రభాషాభివృద్ధి విషయమును గురించియు విపులముగా ముచ్చటించిరి. సి. హెచ్. వెంకటశాస్త్రిగారు అనేక కవి పెద్దలకు బనమంచి శేషాద్రిశర్మ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగార్లచే విరచితమయిన ఆంధ్ర బ్రహ్మాండపురాణమును, శ్రీకృష్ణభారతమును పరిశోధించి ఆంధ్రసాహిత్యమునకు వారొనర్చిన సేవను గొనియాడిరి. తదుపరి ఫలహారానంతరము పశ్చిమగోదావరిజిల్లా గణపవరపుర వాస్తవ్యులును శ్రీనక్షత్రాభిజ్ఞక నిజాము ఆంధ్రోపాధ్యాయులును అగు బ్రహ్మశ్రీ గడికినాటి చాల వేంకటకృష్ణమూర్తి కవిగారిచే రచితమయిన కాలకేయవధ యను రూపకమును విమర్శించి కృతికర్తను ఆంధ్రభాషావిభూషిత బిరుదము నొసంగుటకు తీర్మానించగా సభ్యులచే ఏకగ్రీవముగా ఆమోదింపబడెను. అధ్యక్షులు సన్మానపత్రమును ఆంధ్రభాషావిభూషితుని కందజేసిరి దనియు త్వరలో యీపాత్రము సవరించి గొప్పయుద్ధగ్రంథములను మృదుమధుర శైలిలో వ్రాయుటకు యీకవి గడంగవలసియున్నదనియు సూచించిరి. రావుసాహెబ్ జి. రామమూర్తి పంతులుగారు ఆంధ్రభాషా ప్రాశస్త్యమును యెగ్గించుచూ సంస్కృతము కన్నను యితరభాషల కన్నను గూడ కొన్నికొన్ని విషయములయందు ఆంధ్రమే గొప్పదను వాక్యములను సమర్థించు ఉదాహరణములతో ప్రసంగించి సభ్యులను రంజింపజేసిరి. పిదప అధ్యక్షుల అంత్యోపన్యాసముతో సభ జయప్రదముగా ముగిసెను.

కే. శేషశాస్త్రి.

రాబర్ట్ బర్న్స్

(వకేశ్వరపు-కృష్ణమూర్తిగారు బి. ఏ.)

షేక్స్పియర్ మహాకవి ఇంగ్లాండు దేశమునకు ప్రాణము వంటివాడు, కాని ఇంగ్లీషువారు రాణిని పూజించుచున్నారో అతని నటి కూడ అంతే. అతని నాటకములు ఆదరింపబడినను, ఆ ప్రదర్శించుట కొరకు నాటకశాలకూడ లేకుండుట కదు కొంత సీయము. అతడు స్వర్ణయుగమునందు నాటకకళాభ్యుదయమునకు తోడుపడిన రసజ్ఞుడు. ఎన్నియో మహానాటకములను, కల్యాణాంతనాటకములను, చరిత్రాత్మకములైన నాటకములను విరివిగా వ్రాసి సారస్వతమును పోషించియున్నాడు. బర్న్స్ స్కాట్లండు దేశమునకు షేక్స్పియరువంటివాడు. కాని అతడు షేక్స్పియరువలె ఆటల కేలమున్నాం... బర్న్స్ భావాన్వితములగు కవిత్వధారలతో అంగ్లసాహిత్యమున వాసికెక్కెను. అతని భావసృష్టి చవినమార్గములకు దారిచ్చెను. అతని కల్పనలు ఆనేకులకు క్రొత్తప్రకాశమును ఇచ్చెను. అతని పాటలనిన ఆ చదివిన వారలు అంగ్లసారస్వతప్రపంచమునకు దూరులు.

అయిర్ ప్రాంతమున అల్లావే అను ప్రదేశమే బర్న్స్ జన్మస్థలము. 25 వ జనవరి 1750 అతని పుట్టినదినము. ... వచ్చిన ఆంగ్లదేశీయులకు కోపము రావలసినదిలేదు ... వారతని నిరసించిన, అతప్పు వారిదే. కోపపడుటచే పరిస్థితులు బాగుపడ జాలవు. అట్టి కవిసత్తముడు స్కాట్లండునకు అపరాధియుడు, కావనుట కల్ల.

అతని తండ్రి పేరు విల్లియం బర్న్స్... వ్యవసాయముచే వరుసకముగ జీవితము గడుపువాడు. కొన్ని అవసరములతో జీవితము సాగుచుండువాడు. అతనియందు విశేషమును మంచిగుణము లుండెడివి. ధనికుడు కాదు; ధనము మన తోవచ్చువది కాదు. అతని పుత్రునకు రాబర్ట్‌నకు చదువు చెప్పింపగల స్థితిలో లేకుండెను. బర్న్స్ ఆదినములలో హిందూ దేశములో పుట్టియుండిన, అతని తండ్రి ఉన్నభూమిని అమ్మివేసి చదువు చెప్పించుటకు సాహసించుటకు పాపమునకు కాదు. అది మనదేశీయులు చదువునకు చూపు ఆదరణమా? లేక ధనము మార్జించుటకు చూపు ఆతురమా? పూర్వము కళాదరణయుండెడిది. అట్టి ... రాబర్ట్ ఉన్నత విద్య నభ్యసించ సమకట్టలేదు. పెక్కుగ్రంథముల చదివెను. జీవితమున పల్లెసాయము, విద్య, ఒక్కటో గరపుటకు మార్గము లున్నవని అతడు గ్రహించెను. ఇంగ్లీషు పుస్తకముల నింటియందే చదువుటతో మంచి భాషాసాంప్రదాయకము లబ్బెను. పదుమూడేండ్ల వయసువచ్చునప్పటికి వ్యాకరణసూత్రముల నక్కగ నిరూపించు శక్తి యతనియందు ఏర్పడెను. ఫ్రెంచిభాష పై కొంత ఆశయుండెను. పగలు మూడు దినములు మాత్రమే చదివియుండెను. అందుచేత విదేశభాషలో బాగుగ మాటలాడు స్థితిలో లేకుండెను. కాని ఫ్రెంచి పదములను ప్రయోగించువాడు. మనలో కొందరు క్రొత్తగా నేర్చిన అంగ్లమును ప్రయోగించినట్లు! అప్పుడప్పుడు వృత్తులకు ప్రాక్రుమొనరించుచుండెడివాడు. కాని పొలములో పనిచేయుటచేమాత్రము వర్ణ బాల్యమునకు ... భూప్రదేశముల కొలయుటకు సర్వే చేయుచు కొంతకాలము పని చేయుచుండెను. ... కాలము గడుపుచువచ్చెను. అతనికి ఇంటివద్ద గ్రంథాలయము చాలా చిన్నది. పుస్తకములకై ఎవ్వరిని అడిగి కొని చదివించుటకు! స్పెక్టేటర్ అను గ్రంథరాజము — ఇది సాక్షితోలిన దనా ... సాక్షి దానిని పోలియున్నదేమో—అతని చేతులలో పడెను. పోపు కవి వ్రాతల సమగ్రముగ చదివెను. అప్పటి ఇంగ్లీషు పాటలన్నిటితో పరిచయముచే అతనికి గ్రంథము లన్నివి తెలిసినవి, చదివినవి బాగుగ చదువువాడు.

బర్న్స్‌కు ఇరువది అయిదేండ్లు నిండుసరికి కావ్యకళను బాగుగ కుదిరెను. కవితలో భావసృష్టి, భావప్రకటన కలదు. రససౌందర్యపు తేరవు పెరుగుచు స్కాట్లండునందుండు ప్రజలు వారి పూర్వుల చిత్రములను, గతించిన జాతీయ సాంప్రదాయములు, అంతరించిన జాతి మహిమలు, వారల వైరస్థైర్యములు, వారల సాహసము, పౌరుషము, నాగరికము దేశభక్తి—వాటింగూర్చి రుచి చూపెను. కవిత్వధోరణి అతని వెంటాడించుచుండెను కాని అతడు కవితారచన ప్రయాసపడువాడు కాడు. అతడు ఎంతపాటు పడినను అతనివెంట నంటి రాజొచ్చినదదాని ద్రవ్యమే. ద్రవ్యతికి ధనలక్ష్మికి ఎత్తు కోదండ్రముపడగదా.

కూపర్ కవి తేళ్లగుడను నీతిని వ్రాతలలో పొరియున్నది వారి తీర్పుతిపోరడాలు వాఙ్మయమునకు ఆధారములు. బర్న్స్ వ్రాతల చదువరివారు తనదేశములో లేకుండిరి. అతని పుస్తకము ఈ ఫలస్మృతిము లనుసంతలో ప్రజలు గాంచిరి తక్కిన. అట్టి

సమయములో అతని పుస్తకములు—చదివి వ్రాసి వారి వారి మెప్పు పొందుచు వచ్చిరి. అతని వ్రాతలు భావస్వరూపమునకు పట్టినది పేరు యాధనదకలోనే స్వగ్యనాతబదకుండిన గొప్ప విశ్వత్తమునకుటకు కూడ వలుండినది. జీవితమున కష్టములు కొని, తన తల్లిదండ్రుల పోషించుట కొరకుండక దనాపాపార్థ్యముచే దివ్యమగు ఆంగ్ల గీతికలకు అర్థికల్లును శోకమునకు పాటుపడవలసియుండెను. అతని తలక్రిందు కలిగియుండెనిది. అతని జీవితాదర్శములు గొప్పకె గొప్ప మే ... దేని కవితముదకనమైన డ్రైడెన్ వలె వ్రాసి పాగించియుండు కేమో? నాటకములు కొన్నిటి వ్రాయకుండెను. రెండుసందల గీతముల వ్రాసియుండెను. మూర్ ... సాంతమై తెన్ని భావగీతముల పంపెను అతనికి కవిత్వసాధా ... భూయస్త్వ జ్ఞానముతో దంగురు? కాని బర్న్స్ వ్రాతలలో మాధుర్యమున్నది. మాధుర్యమునకు చేవుగాడుయు గీతకు ప్రారంభింపలేదు సౌందర్యము మాత్రము ... ప్రకృతి విదర్శించినను అతనికి హృదయము ... వేదన ప్రారంభమగును ... సల్లకలకుల లావణ్యము ... ఎలమేర్ల పన్ని ... చాలను ... అర్థికల ... ప్రవ్యాపనములతోగలు, కమ్మనేనిధుల పాపము, స్త్రీ సౌందర్యము, స్త్రీపురుషుల అనురాగాధిక్యము.—ఇట్టివి చాలును. భావతరంగములు మింటివెంటను భావ ప్రవహించును ... కవిత్వమై ... ఎంతో రసవంతముగు కవిత్వమై నిండి ... పోకి నిందోసరించును. ... శక్తి అతనికి కలదు. సౌందర్య ప్రవేశములు చూచినంతనే భావగర్భితమగును. అతని పిపాసకు అంతులేదు. ప్రకృతి సౌందర్యపు తీరుల తలపోయుటకు వ్రాయుటకు, చెలువము భావగీతముల కొక దివ్యాని తెగవును ... హృదయముతో వ్రాయుటచే అతని వ్రాతలన్నియు గుండెలను అన్నియు ... భావోద్రేకపు ప్రవాహములో పడిపోవును. ... దేశము ... భావముల కొక ... శక్తి చాలదు అర్థికము పొందికయున్నను, ఒక భావము పై ... వ్రాసిన పొలుగనుండును. దేశభక్తి గూర్చి వ్రాయినపుడు కవిత తీవ్రముగ పెంపొందును

స్కాచ్ వారి ఆదర్శముల కవి బాగుగ తన దృష్టికమున నిలిపియున్నాడు వాటిని యుక్తముగా చెప్పియున్నాడు అతని వ్రాతలలో Tam O Shanter అను గ్రంథము విశేష ఆదరణ సౌఖ్యమైన గ్రంథము విల్సన్, గూస్ట్ గావేతి, వంటి విమర్శకు లెందరో కొనియాడియున్నారు అపుస్తకమున ... భీకరముల రంగము ... నింపియున్నది అతనికి ... మానవస్వభావము గ్రంథమున అంతటి తెలియని విషయము లేదు. స్కాచ్ వారి ... పాటలెంచెను ఇ ... వారి గూర్చి బాగుగ ... అతనిలో భావోద్రేకమే ముఖ్యము ... కవిత్వశక్తికలదు. అందువలననే అతని కవితకు ప్రత్యేక గౌరవము వచ్చెను. నాయకనాయకుల ప్రేమస్వరూపముల వర్ణించుటలో విశేషప్రజ్ఞను స్కాచ్ వారికి చూపియుండెను. ఇతని ... యందలి ... కారణభూతకమా అని కొందరు వంకయుంచరు ... అంతకన్న ... ముగా వర్ణించి ... మనకు చూపియున్నారు ... టీకా ... వ్రాతల ... ధరించెయ్యాడు.

... పండ్రేమిటి వొక ... రూపము ... లేఖరూపముల కొంతో ... తెచ్చెను. లేఖలలో వ్రాయు విధానము చెప్పియుండలేదు. వ్రాయునప్పుడు ... మనశ్శాంతియు, సంతోషమును కలుగుటల తలపోసి వ్రాయుచుండెను. హేతునిబట్టి లేఖలను మార్చువాడు. ... లేఖ యొక్కరూపము గాన దానికి ... అతని భావము. అతని జీవితమును ... లేఖాపూర్వ్యముగ డాక్టర్ మూర్ గారికి వ్రాసినట్లు తెలియుచున్నది. ఎవరి జీవితమును వారు వ్రాసిన ప్రపంచపు చరిత్రయుంతయు ... కాని వ్యక్తుల జీవితములు ... బాగుండవా? బాగుండునా? కొన్ని బాగుండి మరికొన్ని బాగుండవా? లేక ఒకవ్యక్తి జీవితములో కొంత బాగుండి మరి కొంత బాగుండదా? జీవితమును వ్రాయుట వేదాంతములో మునిగిపోవుదుమా? లోకమును దూషింతుమా? పరలోకమును గూర్చి చింతింతుమా? ఎటులైనను బర్న్స్, లేఖలలో నీతులు, వేదాంతము తీరుబాటు ... ద్రవ్యటించినాడు. అంతా ... వ్రాయుట చే అతని ... అతడు ... కవిత్వము ... కాంతిరేఖా? అతడు స్కాచ్ కవి ... ముప్పదియేడు వీడ్లు చిందు వంతలో ... కాంతికై పరితపించెను. పరమపదమును చెందెను.

భగత్‌సింగు, దత్తుగార్ల అప్పీలు

లాహోరు హైకోర్టులో అసెంబ్లీ బాంబు యభియోగము

ఆసఫ్ ఆలీగారి వాదన

లాహోరు, జనవరి 8 — భారతశాసనసభలో బాంబులను వేసిరని భగత్‌సింగు, దత్తుగార్లమీద గావింపబడిన యభియోగములో వారి తీరుపునకు లాహోరు హైకోర్టున కప్పీలు చేసియున్నారు. నేడు న్యాయమూర్తులు ఫోర్డు, ఎడిసన్‌గార్ల సమక్షమున నాయప్పీలు విచారణ ప్రారంభమయ్యెను. పోలీసు బందోబస్తు కట్టుదిట్టముగా చేయబడియుండెను. క్రిందికోర్టులో నిందితులతరఫున వాదించిన బారిష్టరు ఆసఫ్ ఆలీగారే నేడు దత్తుగారితరఫున వాదించిరి. భగత్ సింగుగారు స్వయముగనే వాదింతురు. ఇరువురును కోర్టునకు తేబడిరి.

బారిష్టర్ ఆసఫ్ ఆలీగారి వాదన

ఆసఫ్ ఆలీగారు ప్రారంభించుచు, [illegible] వ్యాఖ్యానించిరి:— "ప్రపంచచరిత్రలో నత్యంత ముఖ్యమైనదని [illegible] క్రిందికోర్టులో [illegible] పరిపూర్ణమైనటువంటి దురభిప్రాయము [illegible] యభియోగము జరుపబడుట నాకు స్పష్టముగా గోచరించెను.

భారతశాసనసభలో జరిగిన సంభవములు

భారతశాసనసభలో 1929 సంవత్సరం ఏప్రిలు నెల 8-వ తేదీ [illegible] జరిగిన సంఘటనలను ఆసఫ్ ఆలీగారు వివరించిరి. ఆనాడు శాసనసభలో రెండు బాంబులు ప్రేలియుండెను. [illegible] వాదనమున దేశమంతయు [illegible] వరకు భారతశాసనసభలో [illegible] మరియు ప్రజా [illegible] ము, కాదాయము [illegible] శాసనసభ్యులకు [illegible] చిన్న గాయములు తగిలినవి. ఈ కొంత గాయములచే 200 మంది సభ్యులున్న ప్రేక్షక ప్రాంగణములో 400 మంది ప్రజలు క్రిక్కిరిసియుండిరి. అందుచే ప్రేక్షకులలో పరస్పర [illegible] కొంతమాత్రమును యవకాశము లేదు. ప్రజాసంరక్షణ శాసనముపై సభ్యులు [illegible] ప్రేక్షకులు [illegible] వారి [illegible] కాక [illegible] చేసియుండిరి.

న్యాయమూర్తి ఫోర్డు:— బాంబులు విసరుటకును దత్తునకు సంబంధము లేదనియా మీవాదన?

ఆసఫ్ ఆలీగారు:— ముమ్మాటికి సత్యదియే!

ఇంకను వాదించుచు, ఆసఫ్ ఆలీగారిట్లుపలికిరి:— వ్యాపారసంఘముల శాసనముపై సభవారి నిర్ణయము నధ్యక్షుడు ప్రకటింపగానే ప్రచండముగా [illegible] దిక్కులు పిక్కటిల్లజేసెను. వెంటనే అద్భుతమైన శాంతియు ప్రబలెను. అంతట వాధ్యక్షుడు తన యాసనమునుండి లేచి "ప్రజాసంరక్షణ శాసనముపై [illegible]" అని పలికెను. [illegible] సర్ జార్జి షూస్టరుగారును, [illegible] సమీపమున [illegible] వీరు [illegible] ప్రేక్షకులలో [illegible] ప్రేక్షక ప్రాంగణములో [illegible] వారి [illegible] పోలీసురాగానే వారు [illegible] హైందవ శిక్షాస్మృతి 307 విభాగము క్రిందను, మందుగుండు సామాను శాసనము 3, 4 విభాగముల క్రిందను వారిమీద ఫిర్యాదు దాఖలు చేయబడెను. [illegible] వారు [illegible] కాని [illegible] దుకకారియు [illegible] చేసిరి.

మేజస్ట్రేటుగారి యాగ్రహము

మేజస్ట్రేటుగారికి కోపకారణమైనది ఈ కేకలను కూడా వ్రాసికొనవలెనని యాతడు [illegible] ప్రకటించిరి.

న్యాయమూర్తి ఫోర్డు — అసంగతితో మాకెట్టి ప్రమేయమును లేదు.

ఆసఫ్ ఆలీగారు:— [illegible] పూర్ణాకృతిని దాల్చుటకే యీ సంగతిని నుడువుచున్నాను.

చెవిటివారు "వినవలయునన్న బిగ్గరగా రవంపవలసినదే"

ఆసఫ్ ఆలీగారింకను [illegible] — శాసనసభాసభ్యులు [illegible] నిందితులు [illegible] ప్రచండశబ్దమే పనికివచ్చును గావున [illegible] నిందితులు [illegible] వారికి ద్వేషభావమున్నదో, సభలో [illegible] మీదనే బాంబును ప్రయోగించియుందురు. కావున హైందవ శిక్షాస్మృతి 307 విభాగము [illegible]

ప్రాసిక్యూషన్ తరఫు సాక్ష్యములోని లోపములు

ప్రాసిక్యూషన్ తరఫున ఇవ్వబడిన సాక్ష్యములో పరస్పర విరుద్ధములను [illegible] ఆసఫ్ ఆలీగారు స్పష్టీకరించిరి. [illegible] కావున [illegible] సాక్షులు [illegible] గాను విస్మరింపబడవలయునని [illegible] ఆసఫ్ ఆలీగారు [illegible].

ఇంకను విచారణ మగిసెడు రేపు తిరిగా జరుగును. (శ్రీ ప్రె) (అ ప్రె)

చెన్నపురి బజారు ధరలు

1930 సం॥ జనవరినెల 10-వ తేది శుక్రవారము

1. ధాన్యములు

బియ్యము బస్తాలు		
కుసుము తెలాలిశ ,, వ 45 కలం రు	12 8 0	18 4 0
కిల్లారిబి ,, డిటో 42	,, 13 8 0	14 0 0
[illegible] ,, డిటో 46	,, 16 0 0	17 0 0
రాగులు రా. 164 బస్తా 1-కి	,, 1'0 0	12 0 0
సజ్జలు ,,	,, 19 0 0	20 0 0

2. ధాన్యము పప్పులు

కందులు బస్తా 1-కి ర 205	,, 16 0 0	17 0 0
పెసరలు ,, డిటో	,, 17 0 0	19 0 0
పెసలు ,, డిటో	,, 14 0 0	16 0 0
మినుములు ,, డిటో	,, 17 8 0	18 0 0
ఉలవలు ,, ర 195	,, 8 4 0	8 8 0

3 నూనెవస్తువులు

నువ్వులనూనె కా 1-కి	,, 110 0 0	118 0 0
కొబ్బరి మ 1-కి	,, 14 8 0	19 0 0
వేరుశెనగపప్పు కా 1-కి	,, 41 0 0	48-0-0
వేరుశెనగనూనె గానుగ కా 1-కి రు 98 మిషనునూనె 95		
ఆముదము కా 1-కి	101 0 0	104 0 0

4. చిల్లరవస్తువులు

చాయపసుపు కా 1-కి	108 0 0	110 0 0
కూరపసుపు ,,	60 0 0	65 0 0
మిరపకాయలు (గుంటూరువి) కా 1-కి	98 0 0	112 0 0
ధనియాలు ,, కా 1-కి	28 0 0	42 0 0
గుంటూరుపొగాకుకట్టు నీలిమందు మణుగు 1-కి రు	40	45
బెల్లము కా 1-కి	రు 28 0 0	49 0 0
ఆస్కా చక్కెర బస్తా 1-కి	,, 24 1 0	24 4 0
చింతపండు కా 1-కి	,, 28 0 0	88 0 0

5. ఇనుము

పట్టారకం కా 1-కి	,, 80 0 0	81 0 0
సురం	,, 28 0 0	81 0 0
రఘుండు	,, 28 0 0	81 0 0

6. నూలు

నెం 20 తెల్ల సింహాయీలు	రు 7 13 0
నెం 6 ,, కటారి	,, 4 9 0
నెం 24 ,, లాటి	,, 5 10 0
నెం 40 బారుపుర 10 కా	,, 10 6 0
నెం 20½ రెట్టరేడి	,, 7 5 0
నెం 40 రాటి	,, 9 8 0
నెం 4 రెన్న మశీగు	,, 4 8 0
44 నాండో	,, 5 8 0

7 లోహములు

వెండి 100 తులం 1 కి	రు 49 0 0	నుండి 51 9 0
బంగారు తులం 1-కి	,, 21 18 0	22 0 0
పాదరసం 1-కి		18 6 6
ఇత్తడి కా 1-కి	,, 247 0 0	249-0-0
రాగి కా 1-కి	,, 828-0-0	880-0-0

8. రంగులు

అలిజరీను ఇష్టురులాండు అలిజరయీను సింహాయిచ్ఛ పిపా 1-కి 1 గ్రేలం 200 కి	రు	47 0 0
,,	నీలిరంగు 1 రకం	1 10 0
,,	14 రకులు	1 10 6
,,	28 రకులు	1 9 0
,,	56 రకులు	1 8 6
,,	1 అందరు	1 8 0
రసాయనులోపస్త్ర ఆశీక అగా (టెర్కి రద్దు)		8 4 0
నాటో 8 కి		1 0 0
మెరు 4		1 2 0

మనదేశము

మనదేశమునుగూర్చి యీక్రింది విషయముల భారతమ రాశియుల కటించెడ.

(1) విస్తీర్ణము

దేశవిస్తీర్ణము. 1,805 330 చ. మైళ్లు బ్రిటిష్‌ప్రాంతములు 1,094,800 చ. మైళ్లు స్వదేశరాజ్యములు 711,032 చ. మైళ్లు నైశాల్యము కలిగియున్నవి.

(2) పట్టణములు—పల్లెలు

పట్టణములసంఖ్య 2316. పల్లెలసంఖ్య 685665. లక్షలకంటె ఎక్కువ జనసంఖ్యగల పట్టణములు 38

(3) జనసంఖ్య

జనసంఖ్య 818,943,480 పురుషులు 184,946,926 ను, స్త్రీలు 168996,554 రు కలరు.

(4) మతములు

హిందువులు - 100 కి 89 చొప్పునను, క్రైస్తవులు 100 కి 1 5 చొప్పునను కలరు

(5) వితంతువులు

పత్నివిహీనులు 100 కి 6 4 చొప్పునను, పతివిహీనులు 100 కి 17 5 చొప్పునను కలరు.

(6) విద్యావ్యాప్తి

100 కి 8 మంది చొప్పున మాత్రమే చదువను వ్రాయను కలరు.

(7) భాషలు

హిందూదేశమంతట 222 భాషలు మాట్లాడబడుచున్నవి, ఒక హిందీభాషనే 10 కోట్ల జనులు మాట్లాడుదురు.

(8) వృత్తులు

100 కి 78 మంది వ్యవసాయమువలనను 15 మంది ఉద్యోగములవలనను జీవించుచున్నారు.

(9) రాష్ట్రములు

బ్రిటిష్‌వారిచే స్వయముగ పాలింపబడుచున్న రాష్ట్రములసంఖ్య 14 వీనిలో బర్మా అన్నిటికి పెద్దది విస్తీర్ణము 23(వేల చ. మైళ్లు అన్నిటికి చిన్నది కొడగు విస్తీర్ణము 1582 చ. మైళ్లు మొత్తము జిల్లాలసంఖ్య 267

(10) స్వదేశరాజ్యములు

స్వదేశ రాజ్యములు 600 కలవు అన్నిటికి పెద్దది హైదరాబాదు దీని విస్తీర్ణము 83 వేల చ మైళ్లు అన్నిటికి చిన్నది లావా విస్తీర్ణము 19 చ మైళ్లు

(11) ఫ్రెంచి ప్రాంతములు,

ఇండియాలో ఫ్రెంచి ప్రదేశముల వైశాల్యము 203 చ. మైళ్లు

(12) భూములు

వ్యవసాయమున కనుకూలమగుభూమి 257,110081 ఎకరములు అడవుల క్రిందనున్న భూమి 86837005 ఎకరములు,

(13) వర్షము

సంవత్సరమునకంతటికి సరాసరి 38 అంగుళముల వర్షము కురియుచుండును

(14) పంటలు

వరి 8 కోట్లు, గోధుమలు 340 లక్షలు, శెనగ 28లక్షలు, కాఫీ 95 వేలు, తేయాకు 7 లక్షలు, ప్రత్తి 162 లక్షలు, జనపనార 60 లక్షలు, పొగాకు 10 లక్షల ఎకరములలో పండింపబడుచున్నది ఏటేట 2 కోట్ల టన్నులవడ్లును, 87 లక్షల టన్నుల గోధుమలును, 63 లక్షలబేళ్ల ప్రత్తియును పండుచున్నది

(15) ఖనిజసంపద

1937 లో 70 లక్షల పౌనుల విలువగల రాతిబొగ్గును 45 లక్షల పౌనుల విలువగల పెట్రోలియమును, 29 లక్షలపౌనుల విలువగల మాంగనీసును, 17 లక్షల పౌనుల విలువగల సీసమును, 18 లక్షల పౌనుల విలువగల బంగారమును లభించెను. 1927 లో మొత్తముమీద 220 లక్షల పౌనుల విలువగల ఖనిజములు త్రవ్వితీయబడెను

(16) సామ్రాజ్యము

1928 లో 81 కోట్ల పౌనుల విలువగల సామానులు సామ్రాజ్యములోనికి దిగుమతి చేయబడెను

(17) సాయుధబలము

1927 లో 881 సాయుధులు పట్టికలు సైనికులు పట్టియుండెను. ఆయుధశాలలో 87 లక్షల తుపాకులు, 181 వేల మర్గములను పనిచేయుచున్నవి.

(18) ఎగుమతులు

1927-28 లో ఆ సంవత్సరమున అనగా విదేశముల కెగుమతి చేయబడిన విలువ 319 కోట్ల రూపాయలు.

(19) దిగుమతులు

1927-28 లో 249 కోట్ల రూపాయల విలువచేయు సరకులు దిగుమతి యాయెను. ఇందులో 65 కోట్ల రూపాయల విలువగల నూలువస్త్రములును, 679 లక్షల విలువచేయు నూలును, 28 కోట్ల విలువచేయు లోహములు, లోహసామగ్రులును, 6 కోట్ల విలువచేయు మోటారుబండ్లను, 14 కోట్ల విలువ చేయు శర్కరయును, 3 కోట్ల విలువచేయు కాగితమును అట్టలును, 39 లక్షల విలువచేయు అగ్గిపెట్టెలును దిగుమతి చేయబడెను.

(20) కేంద్రప్రభుత్వాదాయము

1927-28 లో ఇండియా ప్రభుత్వమునకు వచ్చిన ఆదాయము 128 కోట్ల రూపాయలు. వ్యయము 128 కోట్లు. ఒకమిలిటరీకే 56 కోట్లు వ్యయము చేయబడుచున్నవి.

(21) శాసనసభలు

రాష్ట్రీయ శాసనసభలలో కెల్ల వంగరాష్ట్రీయ శాసనసభలో హెచ్చుగ సభ్యులును అనగా 139 మందియును, అస్సాము శాసనసభలో తక్కువ సంఖ్యగల సభ్యులును అనగా 53 మందియును గలరు.

(22) అసంబ్లీ

అసంబ్లీలో 105 గురు సభ్యులుగలరు. వీరిలో బంగాళము పక్షమున 17 మందియును, అస్సాము, బర్మాలపక్షమున 5 గురు చొప్పున ప్రాతినిధ్యము వహించుచున్నారు.

(23) కౌన్సిల్ ఆఫ్ స్టేటు

దీనిలో 34 మంది సభ్యులుగలరు. వీరిలో బెంగాల్, బొంబాయి పక్షమున 6 గురు చొప్పునను, అస్సాము పక్షమున 1 రును ప్రాతినిధ్యము వహించుచున్నారు.

(24) విశ్వవిద్యాలయములు

ఇండియాయందంతట 17 విశ్వవిద్యాలయములు కలవు. వీనిలో కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయములు 1857 వ సంవత్సరమున స్థాపింపబడెను.

(25) విద్యాలయములు

ఇండియాయందంతట 1928 లో 231 కళాశాలలును, 2667 ఉన్నత విద్యాలయములు అనగా హైస్కూల్సును గలవు.

(26) పరిషత్సంఘములు

ఇండియాయందంతట 90 వేలు పరపతిసంఘములుగలవు. వీనిలో బ్రిటిషుప్రాంతములందు 77 వేలును, మిగిలినవి స్వదేశ రాజ్యములందును గలవు.

(27) వలసపోయినవారు

హిందూదేశమునుండి విదేశములకు వలసపోయినవారి సంఖ్య 24 లక్షలు. సిలోనునకు 8 లక్షల 20 వేలును, బ్రిటిషు మలయాకు 6 లక్షల 60 వేలును, మారిషస్ ద్వీపమునకు 264 వేలును, ఆస్ట్రేలియాకు 2 వేలును, కనడాకు 1200 వెళ్లియుండిరి.

(28) ముద్రాలయములు

హిందూదేశమందంతట 5000 ముద్రాలయములు గలవు. చెన్నరాష్ట్రమునందే 1467 ను, బంగాళమున 1138 యును గలవు.

(29) వార్తాపత్రికలు

1512 న్యూస్ పేపర్లును, 3527 పీరియాడికల్సును ప్రకటింపబడుచున్నవి.

(30) గ్రంథములు

1927 సంవత్సరములో 15216 దేశభాషాగ్రంథములును, 2147 పాశ్చాత్యభాషాగ్రంథములును వెలువడెను.

(31) రైల్వేలు

1927-28 లో హిందూదేశమున వపయోగమందున్న రైలుమార్గముల మొత్తము నిడివి 39713 మైళ్లు. ప్రపంచములో నాలుగవపెద్దదైన దేశము ఇదే. దీని నిడివి 4535 మైళ్లు. మిగుల చిన్నది కోలార్ గోల్డుఫీల్డ్సు రైలు, దీని నిడివి 10 మైళ్లు. ఇండియన్ స్టేట్సు రైల్వేలు అనగా స్వదేశ రాజ్యములందు నిర్మింపబడిన రైల్వేలలో నిజాము రైలు చాలాపెద్దది. దీని నిడివి 699 మైళ్లు, మిగులచిన్నది సాంగ్లీ రైలు నిడివి 5 మైళ్లు. 1927-28 లో రైల్వేలవలన 2070 మంది మరణించిరి. 6263 మందికి గాయములు తగిలెను.

(32) తంతి వార్తలు

1928 మార్చి 31 వ తేదీనాటికి హిందూదేశమున నున్న టెలిగ్రాఫు తంతుల మొత్తము నిడివి 101,007 మైళ్లు.

(33) తపాలాఫీసులు

తపాలాఫీసులసంఖ్య 21604. 1927-28 లో ఒక తపాలాబిళ్లలే 6 కోట్లరూపాయల విలువగలవి విక్రయింపబడెను.

(34) గవర్నరు జనరల్సు

మొట్టమొదటి గవర్నరుజనరలు వారన్ హేస్టింగ్సు 20 అక్టోబరు 1774 సంవత్సరమున చార్జిపుచ్చుకొనెను. ఇదివరకు 46 గవర్నరు జనరలు వచ్చిపోయిరి. ఇర్విన్ ప్రభువు 47 వ వాడు.

సింగంపల్లి వేంకటాద్రి.

Printed and Published by K. Nageswara Rao, Editor, Andhrapatrika Power Press, 6 & 7, Thambu Chetty Street, Madras